303743

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక చందా వివరాలు
(అదివారపు సంచికతో సహా)

	పోస్టుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	64–50	73–00
అర్ధ సంవత్సరం	32–25	36–50
3 నెలల చందా	16–50	18–25
నెల చందా	5–50	6–25

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి బుధవారం
క్రొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఉదయం ✻✻✻ విజయవాడ గురువారం 16-12-1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA పుటలు 58 చందా 252 6 పుటలు వెల 16 పైసలు పోస్టేజి డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

బంగ్లాదేశ్‌లో పోరు విరమణకు పాక్ సంసిద్ధత

జనరల్ మానెక్‌షా ఢాకాలోని పాక్ సైన్యాధికారి నియాజీ పత్రమానం

వెంటనే యుద్ధవిరమణజరిపి తమకు లొంగిపోవాలని భారత్ సైన్యాధిపతి సలహా

న్యూఢిల్లీ, డిసెంబరు 15:

బంగ్లాదేశ్‌లో పోరు విరమణకు సంసిద్ధత తెలుపుతూ ఢాకాలోని పశ్చిమ పాకిస్తాన్ సైన్యాధికారి లెఫ్టినెంట్ జనరల్ నియాజి అమెరికా రాయబార కార్యాలయం ద్వారా భారత్‌కు ఒక వర్తమానం పంపారు.

జనరల్ మానెక్‌షా

భారత సదాతిదళం ప్రధానాధికారి జనరల్ మానెక్‌షా ఈ వర్తమానానికి సమాధానం పంపుతూ, వెంటనే యుద్ధాన్ని విరమించి ఎక్కడ సైనికులను అక్కడ భారత దళాలకు లొంగిపోవలసినదిగా ఉత్తర్వులు జారీ చేయమని పాక్ సైన్యాధిపతిని కోరారు.

భారత ప్రభుత్వ ప్రతినిధి నేడు ఈ విషయాన్ని పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అయితే పాక్ సైన్యాధికారి నుంచి వచ్చిన వర్తమానం వివరాలు వెల్లడించలేదు.

బంగ్లాదేశ్‌లో యుద్ధ విరమణను గురించి ఢాకాలోని పశ్చిమ పాకిస్తాన్ సైన్యాధికారి లెఫ్టినెంట్ జనరల్ నియాజి అమెరికన్ దౌత్య కార్యాలయం ద్వారా భారత్ ప్రభుత్వానికి ఒక సందేశం పంపారని అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

జనరల్ నియాజి సందేశంలోని అంశాలను అధికార ప్రతినిధి వెల్లడించలేదు.

భారత సదాతి దళాల ప్రధానాధికారి జనరల్ మానెక్‌షా ఈవర్తమానానికిసమాధానం పంపుతూ, బంగ్లాదేశ్‌లో యుద్ధ విరమణను గురించి మీరు పంపిన వర్తమానం నేటి మధ్యాహ్నం 2—30 గంటలకు నాకు అందినది. పోరాటం ఆపివేయాలన్న వాంఛను మీరు వ్యక్తం చేసినందువల్ల, వెంటనే యుద్ధ విరమణ జరిపి, మీ పురోగామి సైన్యాలకు లొంగిపోవలసిందిగా బంగ్లాదేశ్‌లో మీ ఆదేశంలో గల సైనికులందరికీ మీరు ఉత్తర్వులు జారీ చేయగలరని భావిస్తున్నాను:అనిసేల్కొన్నారు.

జనరల్ నియాజీనుంచి అనుకూలమైన సమాధానం వచ్చేవరకు నేటి సాయంత్రం 5 గంటలనుంచి ఢాకాపై విధించిన ధాడినిలుపు చేయవలసిందిగా జనరల్ మానెక్ షా ఉత్తర్వు చేశారు.

లెఫ్టినెంట్‌జనరల్ నియాజికి జనరల్ మానెక్‌షా పంపిన సమాధానం పూర్తి పాఠం ఇది:

బంగ్లాదేశ్‌లో యుద్ధ విరమణను గురించి మీరు పంపిన వర్తమానం న్యూఢిల్లీలోని అమెరికన్ రాయబార కార్యాలయం ద్వారా నేటి మధ్యాహ్నం 2.30 గంటలకు నాకు అందినది.

బంగ్లాదేశ్‌లో వాకు లొంగిపోయి మీ సైనికదళాల భద్రత, విదేశస్థులుమైనారిటీల పట్ల పాకిస్తాన్ సిబ్బంది రక్షణదక్షియపై నేను హామీ ఇవ్వగలనని చెబుతూ లొంగిన రెండు సందేశాలలో నేను జనరల్ ఫిర్మాన్‌లతికి తెలియచేశాను.

పోరు విరమించాలన్న వాంఛను మీరు వ్యక్తం చేసినందుకు, వెంటనే యుద్ధ విరమణ జరిపి, మీ పురోగామి దళాలకు లొంగిపోవలసిందిగా బంగ్లాదేశ్‌లో మీ ఆదేశంలో గల సైనికులందరికీ మీరు ఉత్తర్వులు జారీ చేయగలరని భావిస్తున్నాను.

ఢాకాలో భారతసేన

న్యూఢిల్లీ, డిసెంబరు 15:

పురోగమిస్తున్న భారత సైనిక దళాలు ముక్తి వాహిని దళాలు తాజాగా అందినవార్తల ప్రకారం ఢాకాలోని పశ్చిమ పాకిస్తానీ ఆక్రమిత దళాల ప్రధాన స్థావరానికి అయిదు కిలోమీటర్ల దూరంలో మాత్రమే వున్నాయి.

నిన్న చిటగాంగ్‌కు ఉత్తరంగా 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న విముక్తిదళాల నేడు ఆ రేవుపట్టణానికి అయిదు కిలోమీటర్ల దూరానికి చేరుకున్నాయి.

ఇది ఇలా ఉండగా గంగా, యమున నదుల సంగమ స్థానానికి దగ్గర ఉన్న గోలాండా ఘాట్ వద్ద గల కీలకమైన బల్లకట్టు ప్రాంతానికి భారత సైన్యం, ముక్తివాహిని దళాలు పురోగమిస్తున్నాయి. జెస్సూర్ జిల్లాలోని పంగారా నుంచి బయలుదేరిన భారత, ముక్తి వాహిని సైనిక దళాలు మధుమతి నదిని దాటి ఫరీద్‌పూర్‌కు ఉత్తరంగా ఉన్న గోలాండా వైపుకు దూసుకుని వస్తున్నాయి. గోలాండా సుందర్‌బన్ రేవుమాత్రం జనస్థలం. ఉత్తరాదిన భారత, ముక్తివాహిని దళాలు యమునా నది పశ్చిమతీరాన, తూర్పు తీరాన పిరగంజ్‌ఘాట్, అగన్నాథ్‌ఘాట్‌ల వేపు వెడుతున్నాయి.

నైరుతి రంగంలో ఖుల్నా వద్ద ఇంకా పోరాటం జరుగుతోంది. ఆగ్నేయ రంగంలో మన సేనలు కుమిరా వేపుకు వెళ్లాయి. చిటగాంగ్ నౌకా స్థావరానికి అయిదు కిలోమీటర్లకు దూరంలో ఉన్న పాజా దర్‌హాట్‌కు చేరుకున్నాయి.



భారత విమాన వాహక నౌకాప్రాంతం నుంచి బయలుదేరి మన విమానాలు రాత్రికిరాత్రి తూర్పుబెంగాల్ రేవులను దెబ్బతీస్తున్నాయి. విక్రాంత్‌నుంచి శత్రుస్థావరాలపైకి బయలుదేరివెడుతున్న సీహాక్ జెట్ విమానాన్ని ఈ చిత్రంలో చూడవచ్చు.

బంగ్లాదేశ్‌లో 20 లక్షల మంది జనహత్య

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:

బంగ్లాదేశ్‌లో పశ్చిమ పాకిస్తాన్ కొనసాగించిన జనహత్యవల్ల 15 నుంచి 20 లక్షలమందివరకు మరణించివుంటారని అంచనా వేస్తున్నట్టు భారత ప్రభుత్వ ప్రతినిధి నేడిచ్చుట చెప్పారు.

ఢిల్లీలో ఎం. పి. లచే అమెరికా వ్యతిరేక ప్రదర్శన

న్యూఢిల్లీ, డిసెంబరు 15: అమెరికా నిస్సహాయ నౌకాదళం ప్రమాదకరం ఎక్కడలున్నదీ దాని ఉద్దేశ్యాలు ఏమిటో అదే భారత ప్రభుత్వానికి స్పష్టంగా కనబడుతుంది ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

సుతెక్కా అలుపంచిన పద్నాలు తిమ్మగుడు ఈ పనిలో వెళ్లిందని, ప్రమాదకర బుద్ధి [illegible] ఇప్పుడు అవి శ్రీనగర్, పఠాన్‌కోట అమృత్‌సర్ విమానాశ్రయాలపై కేంద్రీకరించబడినవని అన్నారు. పఠాన్‌కోట మీద పొద్దుగా దాడులు చేశారని, అయినా వాటివల్ల మన సైనిక కార్యక్రమాలకు ఎలాంటి భంగం కలగలేదని వివరించారు. ఈ విమాన శ్రయాలన్నీ పని చేస్తున్నవని, దెబ్బ తిన్న ప్రాంతాలు వెంటనే మరమ్మతు చేశారని చెప్పారు.

రాజస్థాన్ రంగంలో

బార్మర్ జిల్లాలోని ఉత్తర్‌లాయ్ విమానాశ్రయం మీద గత రాత్రి దాడి చేయడానికి శత్రు విమానాలు రెండు దళాలు ప్రయత్నించాయి. మొదటి సారి కొన్ని బాంబులువేశాయి. అంత దూరంగా పడ్డాయి. రెండవ దళం మన విమానాలు ఎదుర్కొనడంలో తోకముడిచాయి.

రాజస్థాన్ రంగంలో పదాతి దళాలు భారత విమాన దళం పూర్తి సిద్ధంగా ఉన్నదని, జైసాల్మీర్ రంగంలో కలుర్‌కోట్ పద్ద పిడరుగుండులతో పోరుస్తున్న ఒక రైలు మీద దెబ్బ తిశారని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

ఈ రంగంలో అదనపు బలాలు దించడానికి శత్రువు ప్రయత్నిస్తూ వున్నందున జైసాల్మీర్ బార్మర్ రంగాలలో రైళ్ళు, రైలు కేంద్రాలు మీద భారత విమాన దళాలు ఉధృతంగా దాడులు చేస్తున్నవని కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

పశ్చిమరంగంలో శత్రు విమానదాడుల పెంపుదల

బోడ్‌పూర్, డిసెంబరు 15: రాజస్థాన్‌లోని బార్మర్ రంగంలో పాక్ భూభాగంలో చోర్‌కు పశ్చిమంగా వున్న పితోరా ప్రాంతంలో రెండు శత్రు విమానాలను, అంటలో ఒకటి —మిగ్—19, రెండవది శాబర్‌జెట్ విమానాలను మన హంటర్ విమానాలు కూల్చివేశాయి.

శత్రు విమానాలు కనిపించడంతోనే, మన హంటర్ విమానాలు హుటాహుటిని వెళ్లి వాటిని ముప్పుతిప్పలు పెట్టాయి. ఆ తర్వాత రెండు శత్రు విమానాలు కిందపడి పంటలు లేవడం కనిపించినట్టు అధికార ప్రతినిధి చెప్పారు.

నాలుగు పాక్ శాబర్‌జెట్ విమానాలు నేటి మధ్యాహ్నం శ్రీనగర్ విమాన శ్రయం పై దాడి చేయడానికి ప్రయత్నించి విఫలమయినాయి.

శత్రు విమానం పట్టి ఒక బాంబు వేసింది ఆ లోగా మన శతఘ్ని దళాలు పది విమానాలు కాల్పు చేశాయి. బాంబు వల్ల విమానాశ్రయానికి నష్టం కలగలేదు. అది పని చేస్తూ వుంది.

గత రాత్రి జైసాల్మీర్ సమీప గ్రామాల మీద పాకిస్తానీ విమానాలు బాంబులు వేశాయి. నష్టం సంభవించిన వార్తలు లేవు.

పఠాన్ కోటలో

పాక్ జెట్ విమానాలు నిన్న రాత్రి పఠాన్ కోటలోని సివిల్ ప్రాంతాల మీద దాడిచేశాయి. పౌర నివాస ప్రాంతాలమీద విచక్షణ లేకుండా శత్రు విమానాలు దాడి చేయడం ఇది రెండవ సారి. గత వారం దాడిలో చాలమంది పౌరులు చనిపోయారు.

సర్దార్‌పూర్ రైల్వే స్టేషన్‌మీద గత రాత్రి శత్రు విమానాలు ఆరు బాంబులు వేశాయి. రైల్వే స్టేషన్ సమీపంలోని భారత ఆహార సంస్థ గిడ్డంగులు మంటలు చెలరేగాయి. పఠాన్‌కోట —అమృతసర్ రైలు మార్గం స్వల్పంగా దెబ్బతిన్నది. మరమ్మతులు వెంటనే జరగడంలో ఈ మార్గం వెంట రైళ్ళు రాకపోకలు సామాన్యంగా ప్రారంభమైనాయి.

సంకలాబాలో లుంతపరకు శత్రు సమాధులు పల్ల 103 మంది పౌరులు మరణించారు. 96 మంది గాయపడ్డారు. 70 గృహాలు ధ్వంసమైనాయి. ఈ వివరాలు సబ్‌డివిజనల్ మెజిస్ట్రేట్ జనరల్ పంచేషర్‌తో చెప్పారు.

కార్గిల్ రంగం దళాధిపతి బ్రిగేడియర్ జనరల్ సర్తాజ్‌సింగ్ శ్రీనగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ శత్రు విమాన దాడులు మరింతగా చాంబ్ రంగంలో చురుకుగా సాగినవని ఇప్పుడు అవి శ్రీనగర్, పఠాన్‌కోట అమృత్‌సర్ విమానాశ్రయాలపై కేంద్రీకరించబడినవని అన్నారు. పఠాన్‌కోట మీద పొద్దుగా దాడులు చేశారని, అయినా వాటివల్ల మన సైనిక కార్యక్రమాలకు ఎలాంటి భంగం కలగలేదని వివరించారు. ఈ విమాన శ్రయాలన్నీ పని చేస్తున్నవని, దెబ్బ తిన్న ప్రాంతాలు వెంటనే మరమ్మతు చేశారని చెప్పారు.

రాజస్థాన్-గుజరాత్ రంగాల్లో భారత సేన పూర్తి ఆధిపత్యం

బోడ్‌పూర్, డిసెంబరు 15: రాజస్థాన్—గుజరాత్ రాష్ట్రాలనుంచి విభిన్న కేంద్రాల నుంచి పాక్ భూభాగంలోనికి చొచ్చుకుని వెళ్లిన భారత సైన్యాలు ఇప్పుడు ఒక దానిని ఒకటి కలుసుకున్నాయని దక్షిణ ప్రాంతం సైనిక కార్యాలయ ప్రతినిధి ఒకరు చెప్పారు.

రాజస్థాన్— కచ్ ప్రాంతాలలో వశపరుచుకున్న శత్రు ప్రాంతాలలో పౌర పరిపాలనా ఏర్పాట్లను కూడా భారత ప్రభుత్వం చేసింది.

ఈ ప్రాంతంలో తగినంత మోహరు జరిగి భారత సేనలు పని చేస్తున్నవని కూడా ఈ ప్రతినిధి వివరించారు.

రాజస్థాన్‌లో బార్మర్ సరిహద్దుకు 57 కిలో మీటర్ల దూరంలో వున్న పరియాలోర్. సమీపానికి భారత సేనలు నేడు చేరుకున్నాయి. ఉత్తర దిశగా స్థావరాలు ఏర్పరచుకున్నాయి. ఇక్కడ ఇంకా పోరాటం సాగుతూనే వుందని ఆ ప్రతినిధి అన్నారు. ఈ పోరాటంలో ఇక్కడ శత్రువు మరికి బలహీనమై పోయా ఉన్నారు.

కార్గిల్‌పట్ల 31 శత్రు చౌకీలు స్వాధీనం

కాశ్మీర్‌లో పోరువిరమణ రేఖపై మన ఆధిపత్యం పెరుగుదల: జనరల్ సర్‌తాజ్‌సింగ్ వివరణ

శ్రీనగర్, డిసెంబర్ 15: కాశ్మీర్‌కు చెందిన కార్గిల్ రంగంలో భారతసేనలు ఇంతవరకు ఇరవై ఆరవై చదరపు మైళ్ల విస్తీర్ణంలోగల 31 చౌకీలను శత్రువునుంచి స్వాధీనపరుచుకున్నాయని కోర్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ సర్‌తాజ్‌సింగ్ నేడు చెప్పారు.

తాజా యుద్ధ పరిస్థితిని ఇక్కడ పత్రికా విలేకరులకు వివరిస్తూ, 542 మైళ్ల పొడవుగల పోరు విరమణ రేఖపై భారత్ "ఆధిపత్యం" ఇప్పుడు చారంగాల కిందటి కన్నా "బాగా పెరిగింది"ని తెలియచేశారు.

ప్రతి రాత్రి శత్రు స్థావరాలపై దాడి చేస్తున్న 15,20 భారత సైనిక బృందాలు శత్రువుకు స్థిమితం లేకుండా చేస్తున్నాయని ఆయన చెప్పారు.

మన సేనలు శత్రువుకు దాడిచేసే శక్తి కోల్పోయిందని ఆయన తెలిపారు.

శత్రు సైనికులు ఇప్పుడు అయిష్టంగా ఎదురుదాడులు జరుపుతున్నారని, వాటిని శక్తివంతంగా త్రిప్పికొట్టడం జరుగుతున్నదని జనరల్ సర్‌తాజ్‌సింగ్ చెప్పారు.

మొదటి మూడురోజుల్లో భారీ ఎత్తున పోరాటం సాగుతున్నదని, ఇప్పుడు ఉధృతి తగ్గిందని ఆయన అన్నారు.

పోరు విరమణ రేఖ వెంటగల విస్తారాయలో భారత్‌సేనలు విజయాలు సాధిస్తూనే వున్నవని, ఆ ప్రాంతంనుంచి శత్రువును తరిమివేస్తున్నవని ఆయన పేర్కొన్నారు.



శత్రు స్థావరాలపై దెబ్బతీయడానికి వెడుతున్న మన పశ్చిమమండల నౌకాబలం యుద్ధనౌకలు.



నిరంతరం సముద్ర జలాలలో సంచరిస్తూ శత్రు జలాంతర్గాములను వెదకి, నిర్మూలించడానికి ఆయత్తమైన భారత్ గస్తీనౌక

అమృత్‌సర్ వద్ద పాక్ విమానం కూల్చివేత

నేటి తెల్లవారు జామున అమృత్‌సర్‌పై దాడికి శత్రువు కొన్ని బాంబర్లను పంపిన ఆవిషయం కలగింపక పోయాయి. భారత విమాన విధ్వంసక శతఘ్నులు వెంటనే కాల్పులు జరపగా ఒక శత్రు విమానం కూలి పోయింది.

అమెరికా సప్తమ నౌకా దళం ఉనికి: ఢిల్లీ వ్యాఖ్య

న్యూఢిల్లీ డిసెంబరు 15: అమెరికా సప్తమ నౌకాదళం ప్రమాదకరం ఎక్కడలున్నదీ దాని ఉద్దేశ్యాలు ఏమిటో అదే భారత ప్రభుత్వానికి స్పష్టంగా కనబడుతుంది ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

సుతెక్కా అలుపంచిన పద్నాలు తిమ్మగుడు ఈ పనిలో వెళ్లిందని, ప్రమాదకర బుద్ధి [illegible] ఇప్పుడు అవి శ్రీనగర్, పఠాన్‌కోట అమృత్‌సర్ విమానాశ్రయాలపై కేంద్రీకరించబడినవని అన్నారు. పఠాన్‌కోట మీద పొద్దుగా దాడులు చేశారని, అయినా వాటివల్ల మన సైనిక కార్యక్రమాలకు ఎలాంటి భంగం కలగలేదని వివరించారు. ఈ విమాన శ్రయాలన్నీ పని చేస్తున్నవని, దెబ్బ తిన్న ప్రాంతాలు వెంటనే మరమ్మతు చేశారని చెప్పారు.

[illegible]

మన శాంతిని కోరి కృషి చేశాం. ఆ శాంతినే మనం రక్షించుకోవాలి. మన ప్రాదేశిక సమగ్రతనూ, మన జాతి గౌరవాన్నీ రక్షించుకోడానికి యీనాడు మనం యుద్ధం చేస్తున్నాం. అంతకంటే ముఖ్యంమనం నమ్మిన ఆదర్శాలకోసం స్వాతంత్ర్య సంరక్షణకోసం పోరాడుతున్నాం.

— ఇందిరా గాంధి



లాటరీలు

లాటరీల అధికారి బహుమతులు రు. 57-00 000 గెలుపండి. రాజస్థాన్ 10 సీరీస్ — రు. 11.30 (పోస్టేజీతో) బంగ్లాదేశ్ 5 సీరీస్—రు. 6.30 రెడ్‌క్రాస్ సీరీస్ రు 7.30, కేరళ 7 సీరీస్ 8.30, పాండిచ్చేరి 5సీరీస్ రు 6.30, తమిళనాడు సీరీస్ రు. 6.30, ఇతర రాష్ట్రములన్నింటి టికెట్టు లభింపగలవు. 1టిక్కెట్టు రు. 1 పోస్టేజీలదనం. అన్ని స్టేట్ల 30 టిక్కెట్టు పోస్టు రు. 30 పోస్టేజి ఉచితం ఎం.ఒ/ బ్యాంకు/డిడివంపండి.

Kamila Agency, No. 4, Kuppu Muthu Mudali St. Madras-53

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

ప్రభుత్వ వ్యాపార విభాగము

నోటీసు

ఇందుమూలంగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా ప్రభుత్వము రాబోవు (1972 సంవత్సరపు) బీడీ ఆకుల సీజనులో కొనవోవు లేక ప్రోగుజేయబోవు బీడీ ఆకులు కొనుగోలు చేయుటకుగాను టెండర్లు కోరబడుతూ, టెండరు నోటీసు జారీ చేయబడినది. టెండరు నోటీసు పొందగోరువారు కన్సర్వేటరు ఆఫ్ ఫారెస్ట్సు, స్టేటు ట్రేడింగు వర్క్సు, హైదరాబాదు—4కు వ్రాసి టెండరు నోటీసులు పొందవచ్చును. టెండరు నోటీసులు పై చెప్పబడిన కన్సర్వేటరుగారి వద్దనుండి గాని, అదిలాబాదు, హైదరాబాదు, వరంగల్, ఖమ్మం కన్సర్వేటరు గార్ల వద్దనుండి గాని, లేక ఆయా వ్యాపార క్రమబద్ధీకరణ అమలులో వున్న 22 డివిజనులలో ఏ డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుగారి వద్ద నుండి గాని పొందవచ్చును.

వర్క్సు కార్యాలయాల్లోనూ మరియు డివిజనల్ కార్యాలయాల్లో టెండర్లు 31వ డిసెంబరు 1971 పాయంత్రం 5 గం.వరకు స్వీకరించబడును. కన్సర్వేటరు ఆఫ్ ఫారెస్ట్సు, స్టేటు ట్రేడింగు వర్క్సు, హైదరాబాదు—4 వారి కార్యాలయములో టెండర్లు 3వ జనవరి 1972 పాయంత్రం 5 గం వరకు స్వీకరించబడును.

(సం) మునావర్ హుస్సేన్,
కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు,
స్టేటు ట్రేడింగు వర్క్సు
హైదరాబాద్—4

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

ఆంధ్ర రాష్ట్రమునందలి ఆంధ్రా మరియు తెలంగాణా ప్రాంతములందలి ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో తాత్కాలిక ఉద్యోగములందు పీటర్ డైరెక్టర్స్ మరియు గ్రాడ్యుయేట్ డైరెక్టరీయనులుగా నియమింపబడుటకు తేదీ 20—12—1971 సా. 5 గంటలలోగా, ఆయా ప్రాంతములందుగల రిజిస్టర్డ్ జనరల్—గవర్నమెంటు ఎడ్యుకేషన్‌ల ఇన్‌స్పెక్టరేటులందు (జిల్లా పరిషత్తులు, మునిసిపాలిటీలు, మరియు ప్రైవేట్ మేనేజ్‌మెంట్సులందు) పనిచేయుచూ ఆయా ఉద్యోగములకు నిర్ణయించబడిన అర్హతలు అనగా అవసరమునుబట్టి ఫిజికల్ ఎడ్యుకేషన్‌నందు డిప్లొమాగాగ గ్రాడ్యుయేటు లైబ్రరీ సైన్సు నందు డిప్లొమాగాగ గ్రాడ్యుయేటుగా వుంటున్న వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఫిజికల్ డైరెక్టర్లు మరియు గ్రాడ్యుయేటు లైబ్రేరియనులుగా నియమింపబడుటకు అవసరమైన అర్హతలు కలిగియుండి ఇతర వర్గములందు ఉపాధ్యాయులుగా పని చేయుచున్న వ్యక్తులు కూడా దరఖాస్తు చేయవచ్చును. ఈ ఉపాధ్యాయ అభ్యర్థులు సీనియారిటీగా 30 యేండ్లలోపు వయోపరిమితికి చెందినవారై యుండవలెను. తేదీ 1—1—1972నాటికి 30యేండ్లు నిండిన వారై యుండరాదు) ప్రభుత్వమువారు ఆమోదించిన ప్రకారము అట్టి అభ్యర్థుల విషయములో వారి వయోపరిమితి హెచ్చింపబడు విషయము ఆలోచింపబడగలదు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆయా మేనేజ్‌మెంట్లద్వారా పంపుచూ, అట్టి దరఖాస్తులతో అర్హతకు కాపీలను పరిశీలనకు జాయింట్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్‌వారికి పంపుచూ, పంపిన కవరుమీద గవర్నమెంటు జూనియర్ కాలేజీలందు "ఫిజికల్ డైరెక్టర్/(గ్రాడ్యుయేట్ లైబ్రేరియన్ కాంట్రాక్టు ఉద్యోగములందు నియమింపబడుటకై దరఖాస్తులు" అని వ్రాసి పంపవలెను. ఈ క్రింది వివరములతో దరఖాస్తులు చేతితో వ్రాసి గాని లేక టైపువేసిగాని పంపవచ్చును.

1. పేరు
2. పుట్టిన తేదీ.
3. అర్హతలు
4. హోదా, జీతము స్కేలు
5. ప్రస్తుతపుఉద్యోగమునందు ప్రవేశము పొందిన తేది.
6. ప్రస్తుతపు సర్వీసు స్వభావము.అనగా శాశ్వతమైనదా/అప్రూవ్డు ప్రొబేషనర్/ప్రొబేషనర్ / అతాత్కాలికోద్యోగి

అభ్యర్థి అయ ఉద్యోగమునందు తానమరాలో తాదే తమ రిమార్కులు వ్రాసి పంపవలెను. సదరు అభ్యర్థి యొక్క సర్వసేవ పైళ్లలోనుండి ఆయా మేనేజ్‌మెంట్లు దరఖాస్తులను పంపవలసినదిగా కోరడమైనది.

ఇందుకై నిర్ణయింపబడిన తేదీ లేక తేదీలందు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్, హైదరాబాదు, వారి ఆఫీసునందు ఎన్నిక కమిటీ యందు అభ్యర్థులందరు ఇంటర్వ్యూ చేయబడుదురు. కాబట్టి అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరు అగుచూ, తమ పుట్టిన తేదీ, అర్హతలు, వగైరాల విషయములో ఒరిజినల్ సర్టిఫికేట్లను ఇంటర్వ్యూ సమయములో హాజరు పర్చవలెను.

వి. రామచంద్రన్,
జాయింట్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

క్రాఫ్ట్‌మెన్ కోర్సులు

గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారిచే జరుపబడు అగ్రికల్చరోతర్, పాయ్యాగ్ (గేదు పరీక్షలకు తెలుగులో 3నెలలు శిక్షణ. ఈ కోర్సు నిర్వహించువారు అగ్రికల్చరల్ డిపార్టుమెంటులోను, హైస్కూళ్లు నందు పంచాయితీ సమితిలలోను, క్రాఫ్ట్ టీచర్స్ ఫీల్డ్‌మన్‌గను పనిచేసే నెలకు రు 150 నుంచి 250 వరకు జీతము పొందవచ్చును. అర్హత 8వ తరగతి పాసును, ఎస్. ఎస్. ఎల్. సి., పి. యు. సి., మెట్రిక్ పాసు లేక ఫెయిల్ అయిన విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగము గ్యారంటీ.పాస్టులు కలదు. వయస్సుతో నిమిత్తము లేదు. అనంతపూర్, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, హైదరాబాద్, వరంగల్లు, కడప, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం మొదలగు సెంటర్సులలో పరీక్షకు హాజరుకావచ్చును. వివరములకు అప్లికేషనుకు రు. 1—50 ఎం. ఒ. చేసి పొందవచ్చును.

ప్రిన్సిపాల్, M. వెంకటరమణ.
టెక్నికల్ టీచర్సు ట్రైనింగ్ సెంటర్,
మెయిన్ రోడ్, రాజోలు, తూ. గో. జిల్లా.

ట్రేడ్ మార్కు

ట్రేడ్ మార్కులు, పేటెంట్లు, డిజైనులు, పేర్లు, కాపీరైట్లు వగైరా గవర్నమెంట్ రిజిస్ట్రేషను నిమిత్తము సంప్రదించండి.

BELTT CONSULTANTS
Hanumanpet, Vijayawada—3.

వేలం ప్రకటన

జేకరాజు శాంతిలాల్ చౌదరి, ప్రొప్రైటర్ లైసెన్సు నెం. 7/CGR/63. వీరి వద్ద కుదువ వుంచిన నగలు వాయిదా పోయినవి. వాటిని తీసుకుపోని కుదువ నగలను తిరువలి బజారు వీధి, నెం. 177. విజ్ఞప్తిపైన 19—1—1972 తేదీన ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం వేయబడును. సతకల శ్రీరాములు చెట్టి, ప్రభుత్వము అనుమతి పొందిన వేలందారు. 12-6-144 బజారు వీధి, చిత్తూరు.

25వ డ్రా

రాజస్థాన్ స్టేట్ లాటరీస్

రోజువారీ డ్రా ఫలితములు

డ్రా తేది: 12—12—1971

నిర్ణీత బహుమతులు రు.5000చొప్పున టికెట్ E 406974 & D 551169

1వ బహుమతి రు. 4,000/— K 101885

రు. 500 వంతున 9 బహుమతులు

A 140648 B 305557 C 031018
D 122389 E 361290 F 231472
G 010426 H 461420 J 356873

ఇతర సీరీస్‌లోగల పై నెంబర్లకు ఒక్కొక్కటికి రు. 50 వంతున 90 కన్‌సోలేషన్ (పైజులు

డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

25వ డ్రా

రాజస్థాన్ స్టేట్ లాటరీస్

రోజువారీ డ్రా ఫలితములు

డ్రా తేది: 9—12—1971

1వ బహుమతి రు. 4,000/— E 445086

రు. 500 (పైజు పొందిన 9 నెంబరు

A 493212 B 074496 C 070427
D 256008 F 070694 G 191855
H 469000 J 530496 K 512502

ఇతర సీరీస్‌లోగల పై నెంబర్లకు ఒక్కొక్కటికి రు. 50 వంతున 90 కన్‌సోలేషన్ (పైజులు

డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 1/1971 తేది 8-12-1971

హంపసరం—తునిస్టేషన్లమధ్య మైలు 422/19 (కి.మీ.680/5) వద్దగల మాసనరి బిల్డింగ్, ఖాళీ స్థలముతో సహా అమ్మకము.

హంపసరం—తుని స్టేషన్ల మధ్య ఈ రైల్వేకు చెందినట్టి ఖాళీస్థలమును, అందలి మాసనరి బిల్డింగ్‌లో సూ కొనుగోలు చేయగలవారి నుండి సీలువేసిన కవరుల్లో డివిజనల్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్) వారు 5—1—1972 సా: 3 గంటల వరకు కోరుతున్నారు. నియమములు, షరతులు డివిజనల్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్) వారి ఆఫీసు, గోదావరి బ్రిడ్జి, రాజమండ్రి యందు చూడవచ్చును. కొటేషన్లను ఈ క్రింది సంతకపు దారుని ఆఫీసునుండి పొందిన నిర్ణీత ఫారములలోనే దాఖలు చేయవలెను.

టెండరు ఫారములను (షెడ్యూలు, నిబంధనలు, షరతులు) రు. 10 వంతున చెల్లించి 3—1—72 వరకు స్వయంగా తీసుకొన వచ్చును. లేక రు. 12 లను చెల్లించి పోస్టు ద్వారా 27—12—71 వరకు తెప్పించు కొనవచ్చును. టెండరు ఫారముల అరికును డివిజనల్ క్యాషియర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ లేక డివిజనల్ పే మాస్టర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్, సోలాపూర్, విజయవాడ లేక హుబ్లి వారి చేత జరిగిన మధ్య రైల్వేకు చెందిన ఏ స్టేషను మాస్టరుకైనను చెల్లించి, రసీదును టెండరు ఫారముల కొరకు దాఖలు చేయు అభ్యర్థనకు జతపర్చవలెను. ఈ ఆఫీసులో సరాసరి ఎట్టి చెల్లింపులను ఆమోదించరు. ఈ డబ్బు తిరిగి యివ్వబడదు.

కొటేషన్లతో పాటు రు. 4000 లకు రహస్యత్వ చెల్లింపు వలెను. నిర్ణీత విధంగా ధరావత్తు కొటేషనుతో పాటు అందని మొదట సదరు కొటేషన్లు పరిశీలింపబడవు. టెండర్లు 5—1—1972 తేది సా: 3—30 గంటలకు తెరవబడును.

డివిజనల్ ఇంజినీర్,
కన్‌స్ట్రక్షన్, గోదావరి బ్రిడ్జి, రాజమండ్రి.

Pub. 408/71 - 72.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులశాఖ (రహదార్లు మరియు భవనములు శాఖ)

టిఓ టెండరు నోటీసు నెం. 25-D4-71-72

ఈ దిగువ పేర్కొనబడిన పనికి లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై క్రిమాపరింటెండింగు ఇంజనీరు, రహదార్లు భవనములశాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ వారిచే సీలువేసిన టెండర్లు నమోదు చేయబడిన మొదటి, రెండవ మరియు మూడవ తరగతులకు చెందిన మరియు పేరుపొందిన కంపెనీలవద్దనుండి కోరబడుచున్నవి. టెండర్లు ది. 20 1—72 పాయంత్రం 3—00 గంటలవరకు తీసుకొనబడును. అదేరోజు 3—30 గంటలకు టెండర్లు తెరువబడును.

వరుస నం.	పని పేరు	ప్రదేశము ధరావత్తు సొమ్ము	ఎన్నిక్యూటివ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. (ఆర్ & బి) ఎస్. హెచ్. డి. వారు	పనిపూర్తి చేయు కాలము
1.	మెయిన్‌వర్కు:—మద్రాసు కలకత్తా రోడ్డు కి.మీ. 721 నుండి 751 వరకు (మద్రాసు కలకత్తా రోడ్డు పై లు 424/2 నుండి 449/0 (విజయవాడ విశాఖపట్టణము రోడ్డు కి.మీ. 290 నుండి 330) వరకు వెడల్పుచేయుటకు గట్టి పరచుటకు. సబ్‌వర్కు:— విజయవాడ విశాఖపట్టణము రోడ్డు కి. మీ. 296 (మద్రాసు కలకత్తా రోడ్డు పై లు 628/0 నుపు వంకరలను సరి చేయుటకు.	రు. పై. 5,700	6 నెలలు	59—50 కలామములు

టెండరు పత్రములకొరకు ధరఖాస్తులను క్రిమాపరింటెండింగు ఇంజనీరు రహదార్లు భవనములశాఖ కాకినాడ సర్కిలు, కాకినాడ వారికి పంపుచు వారితోబాటు చలాను విత్తేశింపబడిన మొత్తమునకు "పి.డబ్ల్యు.డి. 111 అడర్ రిమిటెన్సు" జమకు పైన పేర్కొనబడిన ఆయా మొత్తమునకు ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారుకు జమచేసి వీటితో పనిమొదలు చేయబడిన ప్రదేశపత్రములు దాఖలు పంపుచు ది. 7—1—72 సాయంత్రము 5 గంటలలోపు చేరునట్లు పంపవలెను. టెండరు పత్రములు ది 10—1—72 నుండి 17—1—72 వరకు సూపరింటెండింగు ఇంజనీరు, రహదార్లు భవనములశాఖ కాకినాడ సర్కిలు, కాకినాడ వారి నుండి పొందవచ్చును.

శ్రీ సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ కారణమునైనను తగిన విధముగా విశదీకరించ నవసరము లేకయే, తమ ఇష్టమునుబట్టి ఏ టెండరు నైనను తిరస్కరించుటకు అధికారము పొందియున్నారు. ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రములకు జతపరిచిన సొమ్ము వాపసు చేయబడదు. టెండరు పత్రములు పోస్టులో పంపబడవు.

(సం) తయ్యబ్ బాద్షా మొహిద్దీన్,
సూపరింటెండింగు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి.(ఆర్&బి)
కాకినాడ సర్కిలు, కాకినాడ.

బెంగాల్, బంగ్లాదేశ్‌ల మధ్య త్వరలో రైలు మార్గం

రాజ్యసభలోహనుమంతయ్య ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 15 : బెంగాల్, బంగ్లాదేశ్‌ల మధ్య రైలుమార్గం ఏర్పడ టానికి ఎంతో కాలం పట్టదని రైల్వేమంత్రి శ్రీ హనుమంతయ్య నిన్న రాజ్యసభలో ప్రకటించారు.

ఈ విషయంలో రైల్వే బోర్డు కొన్ని చర్యలను ఈ వరకే తీసుకున్నదనీ, రైల్వే బోర్డు అధ్యక్షుడు సరిహద్దుకు వెళ్లివచ్చ రని కూడా మంత్రి ప్రకటించారు.

1971—72వ సంవత్సరానికి 30 లక్షల అనుబంధ వద్దులపై చర్చకు సమాధానం చెబుతూ రైల్వేమంత్రి పై అంశాన్ని తెలిపారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వము కోరికపైననే ఈ రైలుమార్గం నిర్మాణం జరుగవలసి ఉన్నదని కూడా ఆయన అన్నారు.

యుద్ధకాలంలో శత్రువు రైలుమార్గాలను, రైళ్లను ధ్వంసం చేయాలని గట్టిగా ప్రయత్నం చేశారు. అయితే రైల్వే సిబ్బంది అత్యంత ప్రశంసనీయంగా పనిచేసి సాయుధ దళాలకు ఎంతగానో అండగా నిల్చినందుకు తాము గర్విస్తున్నట్లు రైల్వేమంత్రి అన్నారు.

నేతాజీ సుభాస్ మెడికల్ కాలేజీ

4, నాన్‌రోడ్ (డమ్‌పూర్‌రోడ్)భగల్పూరు1 గౌరవముద్ద మెడికల్ యూనివర్సిటీ, పాట్నా 1. (వారికి అనుబంధమైన సంస్థ)

ప్రవేశపు నోటీసు

1971—72 సెషన్‌నందు మిగిలియున్న కొద్ది ఎం.బి.బి.ఎస్.మరియు ప్రీ మెడికల్‌సీట్లు యందు ప్రవేశమునకై దరఖాస్తు ఫారము మరియు ప్రాస్పెక్టస్ పొందగోరువారు రిజిస్ట్రారు వారి కాలేజి ఆఫీసునుండి పోస్టుఖర్చుకి రు.10 (పదిమాత్రం) ఎం.ఒ. పంపి పొంద ఎచ్చును. ప్రవేశమునకై పంపిన దరఖాస్తులు చేయండి.ప్రీ మెడికల్ నందు ప్రవేశమునకు కడపటి తేది 28—12—71.ఎం.బి.బి.ఎస్.నందు ప్రవేశమునకు కడపటి తేది. 22—12—71.

ప్రిన్సిపాల్,
నేతాజీ సుభాస్ మెడికల్ కాలేజ్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నోటిఫికేషన్

1972 ఫిబ్రవరి 1వ తేదినుండిఇంగ్లీషు నందు ప్రారంభింపబడు జనరల్ నర్సింగ్ కోర్సులో శిక్షణ పొందగోరుచూ, ప్రవేశం పొందగోరు అవివాహితురాలైన స్త్రీ అభ్యర్థినుల నుండి నిర్ణీత ఫారములో దరఖాస్తులు దాఖలు చేయగోరబడుచున్నవి. ఈ దరఖాస్తులను తేది 8—1—1972 వరకు విశాఖపట్నం కింగ్ జార్జి హాస్పిటల్, కాకినాడ గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, గుంటూరు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కర్నూలు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వరంగల్లు, ఎం.జి.ఎం.హాస్పిటల్, హైదరాబాద్, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, సికింద్రాబాద్, గాంధి హాస్పిటల్ సూపరింటెండెంట్లచే అందుకొనబడును.

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ సర్వీసెస్, హైదరాబాద్—ఎ. పి. వారికి సరాసరి పంపిన దరఖాస్తులు పరిశీలింపబడవు.

1. అర్హతలు : అభ్యర్థినులు ఎస్. ఎస్. ఎల్. సి. / ఎస్. ఎస్. సి. / హెచ్. ఎస్. సి. మెట్రిక్యులేషన్ లేక అంతకు సమానమైన అర్హత యందు ఉత్తీర్ణులయి ఉండవలెను. లేదా పూర్తి చేసినవారై ఉండవలెను.

2. వయస్సు : శిక్షణయందు ప్రవేశము పొందునాటికి అభ్యర్థినులు 17 ఏండ్ల వయస్సునుండి తక్కువగానూ, లేకక30 ఏండ్ల వయస్సుకు అధికముగానూ ఉండరాదు.

అభ్యర్థిని తాను జనరల్ నర్సింగ్ కోర్సు నందు ఏ హాస్పిటల్ నందు నేర్చుకొనుచున్నదో ఆ హాస్పిటల్ సూపరింటెండెంట్‌వారి ఆఫీసు నుండి 1971 డిశంబరు 20వ తేదీలోపలు స్వయముగా 0—35 పైసలు పోస్టేజి చెల్లించి నిర్ణీత దరఖాస్తు ఫారమును పొంద వచ్చును. తగినంత స్టాంపు (0—35 పైసలు) మరియు స్వంత అడ్రసు గల 10 సెం.మీ. × 25 సెమీ. గల కవరు పంపి పొందవచ్చును. అభ్యర్థినుల దరఖాస్తు ఫారము యొక్క ఖర్చులు ప్రభుత్వ ఖజానాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు వారి చేరువిూద "XIII—మెడికల్—ఇ—నర్సుశిక్షణయిస్" అను శీర్షికకు చెల్లించి పొందిన రసీదు చలానా తమ అభ్యర్థనలకు జతపరిచి పంపవలెను. ఇట్లు పంపకపోయిన ఎడల, వారి అభ్యర్థనలు నిరాకరింపబడును.

గమనిక 1:—ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారముల ఖరీదు క్రింద మనియార్డర్లు మరియు పోస్టల్ ఆర్డర్లు అంగీకరింపబడవు.

గమనిక 2:—బిడ్డలు లేనివితంతువు కూడా దరఖాస్తు చేయవచ్చును.

గమనిక 3:—అభ్యర్థిని భారతపౌరురాలుగా నుండవలెను.

గమనిక 4:—పాత్రు అర్హతలు గల అభ్యర్థినుకు ప్రాధాన్యత చూపబడును.

గమనిక 5:—ఆంధ్రప్రదేశ్ స్టేటునకు చెందిన అభ్యర్థినులకు ప్రాధాన్యత గలదు.

గమనిక 6:—పై ట్రెయినింగుకేంద్రము నందు స్వయంగా ఇంటర్వ్యూ జరిపిన తరువాత, అభ్యర్థినులు ఎన్నిక జరుగును. అభ్యర్థినులు తమ స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరుకావలెను.

(సం.) కే. రమేష్‌పాయ్,
డైరెక్టర్ ఆఫ్ మెడికల్ & హెల్త్ సర్వీసెస్.



పంజాబ్‌లో ఒక అగ్రస్థావర సైనిక విమానాశ్రయం ప్రాంతంలో పాకిస్తాన్‌వారు పెట్టిన అమెరికన్ తయారీ (ట్రాన్స్‌పిటర్. దీనివలన యుద్ధరంగంలో మన రేడియో సంకేతాలకు తీవ్రమైన అవరోధం ఏర్పడి అవి వినిపించకుండాపోతాయి. శత్రువుకు విమాన దాడులు సులభతరం అవుతాయి. దీనిని మనసైన్యాలు కనుగొని స్వాధీనం చేసుకున్నాయి.

తూర్పుపాక్ ప్రభుత్వంరాజీనామా: పలువురు అధికార్లచే రెడ్‌క్రాస్‌శరణు

ఢాకా, డిసెంబరు 15 : ఇస్లామాబాదులోని యాహ్యాఖాన్ ప్రభుత్వం పర్యవసాన తెగతెంపులు చేసుకుంటూ తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న మధ్యాహ్నం మూకుమ్మడిగా రాజీనామా చేసింది.

తూర్పు పాకిస్తాన్ గవర్నర్ శ్రీ ఎ. ఎం. మాలిక్ తన అధికార నివాస భవనాన్ని భారత్ మిగ్ విమానాలు ధ్వంసం చేస్తున్న తరుణంలో మంత్రివర్గం రాజీనామా లేఖను అధ్యక్షుడు యాహ్యాఖాన్ పేరిట వ్రాశారు. వణుకుతున్న చేతితో బాల్ పాయింట్ పెన్ తీసుకుని ఒక చిన్న కాగితంపై ఆయన తమ రాజీనామా పత్రం వ్రాశారు. ఆ సమయంలో ఆయన మంత్రివర్గం సభ్యులు కూడా అక్కడ వున్నారు. ఈ రాజీనామా పత్రం ముసాయిదాను బక్యరాజ్యసమితి అధికారి జాన్‌కెల్లీ, లండన్ నండే అబ్జర్వర్‌కు చెందిన గావిన్ యంగ్‌లకు చూపించారు. విమానదాడి సందర్భంలో యంగ్ కూడా శ్రీ మాలిక్‌తోపాటు ఒక బంకర్‌లో చిక్కుకు పోయారు.

శ్రీ మాలిక్ భార్య, కుమార్తె సమీపంలో గల గదిలో ఒక గుంపుతో పాటు చిక్కుకొని ఉన్నారు.

నిన్న ఉదయం అంతా శ్రీ మాలిక్ ఆయన మంత్రివర్గం రాజీనామా చేయాలా లేకయింకా అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండాలా అన్న విషయం తర్జనభర్జన చేస్తూ ఒక నిర్ణయానికి రాలేక పోయారు.

రాకెట్లు, బాంబుల దాడులు జరుగుతున్న ధ్వని వినవస్తుండగా శ్రీ మాలిక్ తన రాజీనామా పత్రం వ్రాయడం పూర్తిచేసి, పాదరక్షలు, మేజోళ్లు తీసివేసి పాదప్రక్షాళన చేసుకుని, తలపై చేతిరుమాల ఉంచుకుని తన కందకంలో ఒక మూల మోకరిల్లి నమాజు చేశారు.

నమాజు పూర్తి చేసిన పిదప శ్రీ మాలిక్ తటస్థ మండలంగా ప్రకటించబడిన ఇంటర్‌కాంటినెంటల్ హోటలుకు భార్యను కుమార్తెను తరలించవలసిందిగా సమితి అధికారి జాన్ కెల్లీని కోరారు.

అంతకు ముందు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం. ఎ. చౌధురి నాయకత్వాన 16 మంది సీనియర్ పౌరఉద్యోగులు ఆ హోటలులో ఆశ్రయం పొందారు.

ఇప్పుడు శ్రీ మాలిక్ ప్రభుతుల రాజీనామా వల్ల కడకంలా పోరాటం కొనసాగించుటకని నిన్న ప్రకటించిన పాక్ సైన్యాధికారిలెఫ్టినెంట్ జనరల్ ఎ. ఎ. కె. నియాజీ పై తుది పోరాటం జరిపే బాధ్యత పడింది.

ఫిర్యూబిన్‌తో తిరిగి ధార్ చర్చలు

మాస్కో, డిసెంబరు 15: భారత విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ లో విధానరచనా సంఘం అధ్యక్షుడు శ్రీ డి. పి. ధార్ నిన్న భారత ఉపఖండంలో ఏర్పడిన పై సోవియట్ ఉపవిదేశాంగమంత్రి శ్రీ విక్టోలాయ్ ఫిర్యుబిన్‌తో తిరిగి చర్చలు జరిపారు.

శ్రీ ధార్ నిన్న క్రెమ్లిన్‌లో సోవియట్ ప్రధాని శ్రీ కొసిగిన్‌ను కలుసుకొనవలసివున్నది. ఆయన మూడు రోజుల పాటు యిక్కడ జరిపిన సంప్రదింపులు దానితో ముగుస్తాయి. నిన్న రాత్రి ఆయన ఢిల్లీ బయలుదేరతారు.

జమ్మూ జిల్లాలో కొన్నిచోట్ల కర్ఫ్యూ

జమ్మూ, డిసెంబరు 15 : జమ్మూ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకించి సరిహద్దు సమీప ప్రాంతాలలో సాయంత్రం నుండి ఉదయం వరకు నిన్నటి నుండి ఒక వారం లోపలపాటు కర్ఫ్యూ విధించారు. పాకిస్తాన్ దురాక్రమణవల్ల ఏర్పడిన అసాధారణ పరిస్థితుల వల్ల, ప్రజల భద్రత, భద్రతా పై ఉత్కర్ష అవసరమైనదని జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ కె. డి. శర్మ చెప్పారు.

'ముక్తివాహిని' దళాలు ఏవి ?

భద్రతా మండలిలో తర్జన భర్జన

న్యూయార్క్, డిసెంబరు 15: అమెరికా తీర్మానంపై మొన్న రాత్రి భద్రతా మండలిలో చర్చ జరిగినప్పుడు ముక్తివాహిని ప్రస్తావనకు వచ్చింది.

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో భారత్, పాక్ దళాలతోపాటు పోరాటం లో ఇతర దళాలు కూడా పాల్గొంటున్నవని ఘంటాపథం కూడా ఒప్పుకున్నారని, వీరే స్వాతంత్ర్య యోధులైన ముక్తివాహిని దళాలని చెప్పారు.

బంగ్లాదేశ్ ప్రతినిధిని మండలిలో ప్రసంగించవిన్నవాలని రష్యాలో పాటు పోలాండ్ ప్రతినిధి కూడా విజ్ఞప్తి చేశారు.

పాక్ ప్రతినిధి భుట్టో లేని మాట్లాడుతూ శరణార్థుల సమస్యను పరిష్కరించడానికి పాకిస్తాన్ పై భారత్ దండయాత్ర చేసే పాక్కు కలదని శ్రీ స్వరణ్‌సింగ్ 'అపవిత్రంగా' మాట్లాడారని, అసలు ఈ ముక్తివాహిని అని చెప్పబడుతున్నవారు భారతీయ దళాలేనని, పైగా శరణార్థులు ముక్తి వాహినిలో చేరాలి లేదా తిండి లేకుండా మాడాలని కూడా భారత్ బలవంతం పెడుతున్నదని ఆరోపించారు.

పాకిస్తాన్ పై దండయాత్ర చేయడం లోనే భారత్ పెద్ద తప్పు బయటపడిందని, భారత్ పోక్యం లేక పోతే పాకిస్తాన్ తన అంతరంగిక సమస్యను పరిష్కరించుకుని వుండేదని భుట్టో అన్నారు.

వ్యవసాయోత్పత్తి పెంపుకు ఇతోధిక కృషి

రైతులకు కేంద్ర మంత్రి ఫకృద్దీన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 15 : వ్యవసాయోత్పత్తిని గరిష్ట స్థాయిలో పెంపొందించ మనిందిగా రైతులకు కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ విజ్ఞప్తి చేశారు.

శ్రీఅహ్మద్ ముస్లిరాష్ట్రాలిలాహాబాదులో జాతి నుద్దేశించి ప్రసంగిస్తూ ఈ క్లిష్ట పరిస్థితిలో ప్రతి అంగుళం భూమి కూడా మరి వ్యవసాయ సంపదను పెంపొందించడానికి వినియోగపడాలని స్వల్ప వ్యవధిలో ఉత్పత్తి అయే పంటలు పండించాలని కోరారు. గొట్టపు బావులుకలరైతులుతనుపాలాలకేకాక, పొరుగున గల చిన్న రైతుల క్షేత్రాలకు కూడా నీటిని లభింప చేయాలని ఆయన కోరారు. రైతులకు మేలిరకం విత్తనాలు, ఎరువుల సప్లయి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం పూర్తి ఏర్పాట్లు చేసినదని చెప్పారు.

పంసిని సమానంగా జరగడం, ధరలు స్థిరీకరణలో వర్తకులు వినియోగదారుల బాధ్యతను గురించిఆయనప్రస్తావిస్తూనప్పుడు లిలరవాణాలో కొంత జాప్యం జరిగి, స్థానికంగా కొంతకాలం సప్లయి కొరత ఏర్పడవచ్చునని, కాని తీవ్ర కొరత పరిస్థితులను స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకొనక, ఆ పరిస్థితులను భరించ గలగాలని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాలు, చక్కెర వంటి నిత్యావసర వస్తువుల నిల్వలు మనకు అధికంగా కలవని, హోకధర దుకాణాలను పటిష్టం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. చక్కెర ధరలు పెరుగుతున్న కారణంగా, ప్రస్తుత మార్కెట్ ధరకంటె తక్కువధరకు హోకడిపోల ద్వారా వినియోగదారులకు చక్కెర సప్లయికి ప్రత్యేకమైన ఏర్పాట్లు లభిస్తవని ఆయన అన్నారు. కంట్రోలు ధరలకు వస్తువులు కూడా సప్లయి చేయబడుతున్నదని, శాకసూనాల విషయంలో కూడా సప్లయి, ధరల స్థిరీకరణకు తగు చర్యలు గైకొనబడినవని ఆయన చెప్పారు.

డాకాలోని విదేశీయులు తరలింపు

అ



ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈనెల 12వ తేదీన న్యూఢిల్లీలో బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగించారు.

ఢాకా పైబారాత సేనలు ముట్టడి ప్రారంభం

సైనిక స్థావరాలపై శతఘ్ని కాల్పులు : ఉప్పత్తాధికారులు సహా శత్రు సైన్యంలో కొంత లొంగుబాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 16 :

భారత సేనలు, ముక్తివాహిని బలగాల నిన్న ఢాకా పరిసర రక్షణ వలయంపై శతఘ్నిగోళాలతో ప్రళయకాల ప్రభంజనంవలె విరుచుకుపడి, రక్షణ శ్రేణి ఒకభాగాన్ని ధ్వంసంచేశాయి. శత్రు సైన్యానికి చెందిన ఒక బ్రిగేడియర్, ఇద్దరు లెఫ్టినెంట్ కర్నల్స్, ఆరుగురు మేజర్లు మన సేనలకు లొంగిపోయారు.

బంగ్లాదేశ్‌లోని జయదేవ్ పూర్‌ను, పాకిస్తాన్ సైనిక డివిజన్ ప్రధాన కేంద్రమైన బోగ్రా పట్టణాన్ని మన సేనలు నిన్న విముక్తం చేశాయి. ఈ డివిజన్ కమాండర్ పారిపోగా ఆయనకోసం గాలింపు జరుగుతున్నది. చిట్టగాంగ్ రేవుపట్టణం విముక్తం కాబోతున్నది.

భారత శతఘ్ని దళాలు ఢాకా రక్షణ వలయంపై గుండ్ల వర్షం కురిపిస్తుండగా, ముందుకు పురోగమిస్తున్న భారత సేనలు తూర్పు, ఉత్తర దిశల నుంచి బంగ్లాదేశ్ రాజధాని నైపు తమ గమనంలో ప్రశంసనీయమైన పురోగతి సాధించినట్లు తెలియవచ్చింది.

తంగైల్ కేంద్రం నుంచి పురోగమిస్తున్న భారత సేనలు, ముక్తివాహిని బలగాలు నిన్న కలియకైర్‌ను హస్తగతం చేసుకుని, కుర్మిటోలా (ఢాకా) కంటోన్మెంట్‌కు సమీపంలో కేవలం 18 కిలోమీటర్ల దూరంలోనున్న లయ్‌దేవ్‌పూర్ నైపు శరవేగంతో దూసుకుపోతున్నవని తూర్పు సైనిక విభాగం ప్రతినిధి ఒకరు తెలిపారు.

చిటగాంగ్ నౌకా స్థావరానికి లోడ్డు-కైలు మార్గంలో గల కుమిరా విముక్తి నిన్న సాధించిన విజయాల్లో చెప్పుకోదగ్గది. భారత సేనలు యిప్పుడు చిటగాంగ్‌కు కేవలం పది కిలోమీటర్ల దూరంలో ఆవగా శతఘ్ని కాల్పులు చేరే దూరంలో ఉన్నాయి.

బోగ్రా రక్షణవలయం పటాపంచలు

వాయువ్య రంగంలో భారత, ముక్తివాహిని బలగాలు పాకిస్తాన్ డివిజనల్ కేంద్రమైన బోగ్రా వద్ద రక్షణ స్థావరాన్ని తుత్తునియలు చేసి శత్రువులకి బుద్ధి చెప్పేట్లు చేశాయి. ఆ డివిజన్ అనగా 16వ పాక్ డివిజన్ కమాండింగ్ ఆఫీసర్ తప్పించుకోగలిగాడు. ఆయన కోసం అన్వేషణ జరుగుతున్నది.

బోగ్రా దగ్గర దాడికి సంబంధించిన ఇతర వివరాలు తెలియ వలసివున్నవి.

బోగ్రాకు సమీపాన పాకిస్తాన్‌కు కీలక కేంద్రమైన నవనిలవార్‌కు పోయే మార్గంలోగల జైపూర్‌హాట్, కెరెలాల్‌లను భారత సేనలు విముక్తం చేశాయి.

నైఋతి రంగంలో సత్రబంధంలో చిక్కుపడ్డ శత్రు సైనికులు ఖుల్నాలో వెనుకంజ వేస్తూ తీవ్రంగా పోరాడుతున్నారని, భారీగా ప్రాణ నష్టానికి గురి అవుతున్నారని తూర్పు సైనిక విభాగం ప్రతినిధి తెలిపారు.

కుష్టియా జిల్లాలోని హార్డింజ్ వంతెన ప్రాంతంలో భారత సేనలు అయిదు 3.5 శతఘ్నులను, 85 అన్ని రకాల వాహనాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇవి వాడ ఉప్పు రకాల నుండు నుండు సామగ్రిని చెప్పు ఇతిమాణంలో స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఖుల్నా, జయదేవ్‌పూర్, పైన్‌మతి కంటోన్మెంట్ (కామిల్లా) లపై భారత విమానాలు విస్తృతంగా దాడులు జరిపాయి. శత్రువుకు చెందిన బంకర్లు, వాహనాలు పెద్ద సంఖ్యలో ధ్వంసమయ్యాయి.

ఖుల్నా, గోపాలుండీఘాట్, ఆరిచమోట్, సిరాజ్‌గంజల నుంచి స్టీమర్లు, లాంచీలు, పనిలేక్కలపై పెడుతున్న శత్రు సైనికులను కూడా ప్రతిఘటించడం జరిగింది.

సైనిక లక్ష్యాలపై మాత్రమే శతఘ్నులను ఉపయోగించడం జరుగుతున్నదిగాని, పౌర ప్రాంతాలపై ఉపయోగించడం జరుగడంలేదు.

భారత శతఘ్నులు కాల్పులు చేరగల గరిష్ఠదూరం 30 వేల గజాలు.

ఢాకాలో బాహాబాహీ పోరు జరగ గల అవకాశం ఉన్నదా అని ఒక విదేశీ విలేకరి ప్రశ్నించగా, దానికి కూడా సిద్ధపడుతున్నామని,తూర్పు సైనిక విభాగం ప్రతినిధి జవాబిచ్చారు.

పైనుంచి చిటగాంగ్ వెడుతున్న భారత సేనలు చిటగాంగ్‌కు 12.8 కిలోమీటర్ల దూరంలో గల కుమిర్వాట్ చేరాయి.

జయదేవ్‌పూర్ తుంగి విమోచన

జయదేవ్‌పూర్ సంధిపై పురోగమిస్తున్న మరొక సైనిక దళం జయదేవ్‌పూర్ పట్టణాన్ని విముక్తం చేసింది. ముందుకు పోయే దారికు ఉత్తరంగా 18 కిలోమీటర్ల దూరంలో గల తుంగిని విముక్తం చేసింది. ఈ దళంఇంకా ముందుకు పురోగమిస్తున్నది.

9 మంది పాక్ సైనిక అధికారుల లొంగుబాటు

ఢాకాకు కొద్ది దూరంలో తొమ్మిది మంది పాక్ సైనికాధికారులు లొంగిపోయారు. వారిలో బ్రిగేడియర్ ఖాదిర్‌ఖాన్, లెఫ్టినెంట్ కర్నల్ మహమ్మద్ అస్లమ్, లెఫ్టినెంట్ కర్నల్ అమీర్ మహమ్మద్‌ఖాన్ ఉన్నారు.

కొమిల్లా రంగంలో పైన్‌మతి కంటోన్మెంట్‌లోకి కొద్దిగా చొరబడడం జరిగింది. ఈ కంటోన్మెంట్‌లో ఎదురు పెయ్యబడింది సైనికులు ఉన్నారు. పోరాటం కొనసాగుతున్నది.

ధౌలత్ నగర్‌లో తీవ్రపోరాటం

దవులత్‌నగర్ (ఖుల్నా కంటోన్మెంట్)లో తీవ్ర పోరాటం సాగుతున్నది. శత్రువు చెప్పుకోదగ్గ బలంతో ఈ ప్రాంతాన్ని తన ఆధీనంలో ఉంచుకున్నట్లు, కవచ దళాలు, తతఘ్నుల మద్దతు ఉన్నట్లు తెలుస్తున్నది.

ఖుల్నానైపు భారత సేనలు పురోగమించి నప్పుడు శత్రువు రెండు టాంకులు కోల్పోవడం జరిగింది.

సమితి వాహనాలలో గుండు గుండు సామగ్రి

ఐక్యరాజ్యసమితి చిహ్నాలుగల మూడు సమితి శిబిర సంస్థ్యమందిరి వాహనాలలో పాకిస్తానీ గుండుగుండు సామగ్రి గుంటబడి ఉండడం బోగ్రాకు ఉత్తరంగాగల గోవిందగంజ్ వద్ద కనుగొనబడింది.

ఢాకా విశ్వవిద్యాలయ ప్రాంతంలో సైనికులు

ఢాకాలో గల పాక్ సైనికులలో కొందరు అనగా సుమారు 15 వేల నుంచి 20 వేల మంది విశ్వవిద్యాలయ ప్రాంతం ఆక్రమించుకొని ఉన్నారని, తాజాగా వర్తమానం అందింది. పౌర ప్రాంతాల్లో సైనిక ప్రతిఘటన ఉండదని ఆశించబడుతున్నది.ఢాకాలోని పాక్ సైనికులలో కొందరు విశ్వవిద్యాలయం ప్రాంతం ఆక్రమించుకుని ఉండడం క్లేశం కలిగిస్తున్నదని, ఇలాంటి చర్యలవల్ల బంగ్లాదేశ్‌కు పాకిస్తాన్ అధికారులకు సుద్ధ విద్వేషం ఉత్పన్నమవుతుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న ఢిల్లీలో పేర్కొన్నారు.

పూంచ్‌లో స్థాయి చిక్కించుకునేందుకు భారత సేనలు పాంచ్ నుంచి కొత్తగా వెళ్లే మార్గంలో క్లిష్టమైన ఒక కొండ స్థావరాన్ని స్వాధీన పర్చుకున్నాయి. అదే మార్గంలో గల ధరూనిజుస్‌ను కూడా స్వాధీన పర్చుకున్నాయి.

వీటిని స్వాధీన పర్చుకోవడంతో పాంచ్ కొత్త పథ్య మార్గం బందాయి పోయింది.

పూంచ్ బానాక్ సరిహద్దు పొడవునా పాకిస్తానీయ సుంద్ర పట్టం కురిపిస్తూనే ఉన్నారు. దీని ఫలితంగా పూంచ్ బానాక్ వంతెన మొదటి స్థంభం దెబ్బతిన్నది.

రాజవురి రంగంలో తెల్నార్ ఎదురుగా గల ప్రాంతంలో పోరాటం సాగుతున్నది. పూంచ్ ప్రాంతం ప్రశాంతంగా ఉన్నది.

శత్రువాదీనంలో రెండు భారతీయ బాంబులు

(నిన్నటి 2వ పేజీలో)

చిట్టగాంగ్ రేవు భస్మీపటలం

విశాఖపట్నం, డిసెంబరు 16: తూర్పు రంగం నౌకాదళానికి చెందిన నౌకలు,విమానాలు నిన్న చిట్టగాంగ్ హార్బర్‌పై బాంబులు వదలి, రాకెట్లు ప్రయోగించడంతో నిన్న రేవు అగ్నిజ్వాలలతో దగ్ధం కావడంకాక పట్టిందని ఇక్కడ తూర్పు రంగం నౌకాదళం ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

చిట్టగాంగ్ నుంచి ఇంక ఒక్క నౌక కూడా సముద్రంలోకి వెళ్లలేదని హార్బర్ ప్రధాన విభాగం పైన, నౌకల ప్రయాణ మార్గాలపైన, శత్రు టాంకులు పైన పేరుగా దాడుల జరిగినవని ఆ వార్త తెలుపుతున్నది.

కాక్స్‌బజార్ రేవుపై కూడా దాడి జరిపింది. నిన్న రోజంతా ఆ రెండు రేవులపైన గట్టి ఒత్తిడి కొనసాగింది.

మన దళాలు, శత్రు నౌకలు పలాయనం చేసేందుకు వీలైన మార్గాలన్నింటిని విధ్వంసం చేసినవి. పాకిస్తాన్ సైనిక స్థావరాలపై బాంబులు , రాకెట్లతో దాడులు జరిపినవి.

డాకాలోని కొన్ని ప్రాంతాలు తటస్థ మండలాలుగా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 15:ఢాకాలో మిషనరీ ఆసుపత్రి, ఇంటర్ కాంటినెంటల్‌హోటల్ ప్రాంతాన్ని తటస్థ మండలాలుగా ప్రకటించాలని ఢిల్లీలోని రెడ్‌క్రాస్ ప్రతినిధి చేసిన విజ్ఞప్తిని భారత ప్రభుత్వం ఆమోదించింది.

భారత ఉపఖండంలో పోరు జరుగుతున్న ప్రాంతాల్లో రెడ్‌క్రాస్‌సంస్థ పని చేయడానికి తగు సౌకర్యాలు కల్పించడానికి కూడా భారత ప్రభుత్వం అంగీకరించింది.

గురుదాస్‌పూర్ జిల్లాలో 13మంది పౌరుల మృతి

పాక్ విమానాల బాంబింగ్ ఫలితం

న్యూఢిల్లీ, డిసెంబరు 15: పాకిస్తాన్ విమానాలు పౌర ప్రాంతాలపై విచక్షణ రహితంగా జరిపిన బాంబింగ్ వల్ల గురుదాస్‌పూర్ జిల్లాలో ఇంతవరకు 13 మంది వ్యక్తులు మరణించారని మరి 15 మంది గాయపడ్డారని డిప్యూటీ కమిషనర్ శ్రీ రాజేందర్‌సింగ్ తెలిపారు. మరణించిన వారి కుమారులకు , గాయపడిన వారికి ప్రభుత్వం సహాయం చేస్తుందని ఆయన చెప్పారు.

ప్రస్తుత పాకిస్తానీ పాలకుల చట్ల అసంతృప్తి చెందడం లేదా, నైతిక శక్తిని కోల్పోవడం వల్ల గురుదాస్‌పూర్‌కు అభిముఖంగా వున్న ప్రాంతాలలో గల కొందరు పాకిస్తానీ పౌరులు భారత్‌కు వచ్చి చేయాలన్న తమ వాంచను వ్యక్తం చేశారని ఆయన అన్నారు.

చైనా కోట వద్ద 60 మంది పాకిస్తానీ పౌరులను అరెస్టు చేయడం జరిగిందని కూడా ఆయన చెప్పారు.

పాక్ నౌకాదళం గుండె చీల్చిన భారత నౌకలు

అడ్మిరల్ నందా ఉద్ఘాటన : నౌకాదళ దినోత్సవ సందేశంలో ప్రశంస

న్యూఢిల్లీ, డిసెంబరు 15: "శత్రువు మీద దెబ్బ తీయడం, గట్టి దెబ్బ తీయడం కొనసాగించాలి" అని భారత నౌకాదళానికి నిన్న యిచ్చిన ప్రత్యేక సందేశంలో అడ్మిరల్ ఎస్. ఎం. నందా పేర్కొన్నారు.

నేడు నౌకాదళ దినోత్సవం నౌకాదళం యుద్ధ రంగంలో ఈ దినోత్సవం జరగడం యిదే తొలిసారి.

నౌకాదళం సిబ్బంది యింతవరకు గొప్ప కృషి చేశారని, వారిని చూసి తాము గర్విస్తున్నామని అడ్మిరల్ నందా నిన్న టెలివిజన్‌లో ప్రసంగిస్తూ చెప్పారు.

నౌకాదళం సిబ్బంది సముద్రంలో ప్రారంభించిన చర్యల ప్రభావం దళంలో తమకు పెట్టగింపు బాధ్యత అప్పుంటిని నెరవేర్చారని అయిన పేర్కొన్నారు.

భారత నౌకాబలం "పాకిస్తాన్ నౌకాబలం గుండెను చీల్చివేసిందని" ఆయన అన్నారు.

డాలర్ విలువ తగ్గింపు

అమెరికా సమ్మతి

అంగ్రా (ఆజార్స్), డిసెంబరు 15: అంతర్జాతీయ ద్రవ్య సంక్షోభం పరిష్కారానికి డాలర్ మారకం విలువను తగ్గించడానికి అమెరికా నిన్న అంగీకరించింది. అయితే ఎంత మేరకు తగ్గించేది ఇంకా నిర్ణీతం కాలేదు.

అమెరికా అధ్యక్షుడు నిక్సన్, ఫ్రెంచి అధ్యక్షుడు పంపిడోల మధ్య ఇక్కడ తొమ్మిది గంటలసేపు జరిగిన చర్చల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం వెలువడింది.

భారత ప్రభుత్వము

5 వర్షాంతి నేషనల్ డిపెన్సీ బులుము 1981 రు. 100—00 లకు సమానమైన జాతీయీయబడును మరియు 1981 డిసెంబరు 20వ తేదీన సమాన విలువకు వెళ్లగలదు.
5½ వర్షాంట్ నేషనల్ డిపెన్సీ బులుము 1986 రు. 100—00 లకు సమానమైన జారీచేయబడును మరియు 1986 డిసెంబరు 20వ తేదీన సమానములకు వెళ్లగలదు.
5½ వర్షాంట్ నేషనల్ డిపెన్సీ బులుము 2001 రు. 100—00 లకు సమానముగా జారీ చేయబడును మరియు 2001 డిసెంబరు 20వ తేదీనాడు సమాన విలువకు వెళ్లగలదు.

పై బులుములు కన్వెంటిక్ ఒక దఫాగా వందలు సమూలు చేయబడును. మరియు మూడు మొత్తము రు.100 కోట్లకు(సుమారుగా)పరిమితము చేయబడును. వందలు తెక్కు/లాభము రూపంలో వుండవచ్చును. ప్రకటింపబడిన మొత్తములోనుండి ఏవి వర్షాంతు వరకు మొత్తమును అదనముగా వుంచుకొను హక్కును ప్రభుత్వము రిజర్వు చేసికొనియున్నది.

ప్రకటింపబడిన మొత్తమునకు మరియు పైన తెలుపబడినట్లు, నిర్వచించుకొనుట ఇది పద్నాలుగు మొత్తములకు అదనముగా బులములకు వందల మొత్తములు అందుకొనుటకు అందులో కొంతభాగమును వందాల్కింద అలాట్‌మెంటు చేసి, మిగిలిన మొత్తములను లొక్కముగా పిలువబడుతుంటే త్వరలో త్రిప్పివేయబడును.

ఈ బులములకు వడ్డీ ఆరువేలకొకమారు వంతున ప్రతి జూన్ 20 తేదీన మరియు ప్రతి డిసెంబరు 20 తేదీన చెల్లించబడును. ఇప్పుడు జారీ చేయబడు బులములమీద వడ్డీయు లోగడ జారీ అయిన యితరగవర్నమెంటు సెక్యూరిటీలమీది వడ్డీలో చేరియు మరియు ఇతర ఆమోదింపబడిన పెట్టుబడుల మీద ఆదాయము పాలుకు రు. 3000 లకు పరిమితమయిన లోబడియు, మరియు 1961 ఇన్‌కంటాక్సు చట్టము సెక్షన్ 80 ఎల్ వందలు యితర విధంధనలకు లోబడియు ఇన్‌కంటాక్సు నుండి మినహాయింపబడును. ఇప్పుడు జారీ చేయబడి బులములందు పెట్టుబడి మొత్తముల విలువయు, లోగడ ప్రభుత్వ సెక్యూరిటీలయందు పెట్టుబడుల పెట్టిన మొత్తముల విలువలో చేరి, మరియు వెల్టుటాక్సు చట్టము రీవ సెక్షన్‌నందు తెలుపబడిన యితర పెట్టుబడుల మొత్తము కలసి కాకుండ మొత్తములు రు. 1,50,000 వరకు వెల్టుటాక్సు నుండి మినహాయింపబడును.

వందల మూలా 1971 డిసెంబరు 20వ తేదీన ప్రారంభించి తేదీ 1971 డిసెంబరు 22వ తేదీన లేక అంతకుముందే నోటీసు ఇవ్వకుండా మూసివేయబడును.

ఈ బులములకు వందాలు అందుకొనుటకు స్థలములు:
(ఎ) బెంగుళూరు, బొంబాయి(ఫోర్ట్ మరియు ఖిల్లా)కలకత్తా, హైదరాబాద్,కాన్పూరు, మద్రాసు,నాగపూరు,న్యూఢిల్లీ,పాట్నా యందలి రిజర్వుబ్యాంక్ ఆఫ్‌ఇండియా ఆఫీసులు
(బి) స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, గన్‌ఫౌండరీ, హైదరాబాద్ బ్రాంచి యందు మరియు నవర్నమెంటు ఖజానా పనులజేయు స్టేటు బ్యాంకీ ఆఫ్ ఇండియా యిత్తు పట్టణాలలోని యితర బ్యాంకుల బ్రాంచీ మరియు
(సి) ఇండియాలో యితర ప్రాంతములందు గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు పూర్తి వివరములకు పై ఆఫీసులకు లేక వాని బ్రాంచీలకు దరఖాస్తు చేయగోరదగినది.

రాజస్థాన్ విమానాశ్రయంపై పాక్ దాడి

అమృత్‌సర్, డిసెంబరు 15 : రాజస్థాన్ విమానాశ్రయంపై మొన్నరాత్రి 11గంటలకు మిన్ను తెల్లవారుజామున 4—30 గంటలకు పాకిస్తాన్ విమానాలు మూడుసార్లు దాడిచేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

శత్రు విమానాలు ఎనిమిది బాంబులు వేశాయి. అవిఅన్నీ రాజస్థాన్ పరిసరాలలో గల పొలాలలో పడినాయి.

ఆరున్ని దళాలు కాల్పులు జరుపడంతో విమానాలు వెనక్కి అయినాయి.

కమూరు రంగంలో కేంకారన్‌కు ఎదురుగా పాకిస్తాన్ టాంకులను శతఘ్ని దళాలను సమీకరిస్తున్నట్లు తెలియ వచ్చింది. కేంకారన్ రంగంలో షక్రా గస్తీ కేంద్రం సమీపంలో భారత సేనలు స్వాధీన పరచుకున్న ప్రాంతాలకు ఎదురుగా పాకిస్తాన్ భారీఎత్తున సైన్యాలు సమీకరిస్తున్నది.

నయాచోర్ వద్ద 35 మంది పాక్ సైనికుల పట్టివేత

జోధ్‌పూర్, డిసెంబరు 15 : బార్మెర్ పరిసరాల్లకు 57 కిలోమీటర్లు దూరంలో గల నయాచోర్‌వద్ద శత్రువు స్థావరాలపై మన దళాలుమొన్న దాడి చేసినప్పుడు 35 మంది పాకిస్తానీ సైనికులు స్వాధీనం అయ్యారు. వీరిలో ఇద్దరు పట్టణ పోలీసులు కూడా ఉన్నారు. వీరిని పట్టుకున్నారు. వీరిని పట్టుకున్నారు. వీరిని పట్టుకున్నారు.

ఈ దాడిలో 21 మంది శత్రు సైనికులు మరణించారు.

జైసల్మేర్ రంగంలో గజ్బార్ సమీపాన మన బలాలు శత్రువుకు చెందిన ఒక ఫీల్డ్ గన్‌ను, ఒక మోర్టార్ టాంకును, నాలుగు జీపులను, నాలుగు రెండు టనుల వాహనాలను ధ్వంసం చేశాయి. ఒక జీపు, రెండు ఫీల్డ్‌గన్‌లు, మూడు 44 ఎం. ఎం. విమాన విధ్వంసక శతఘ్నులు పట్టుబడ్డాయి.

పూర్తి విముక్తి లభించే వరకు యుద్ధ విరమణ జరుగరాదు

బంగ్లాదేశ్ పరిస్థితిపై మాజీ రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్, శ్రీ వాజ్‌పాయ్‌ల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబరు 15: బంగ్లాదేశ్‌కు పూర్తి విముక్తి లభించే వరకు, 1947 లో భారత్‌లో భాగాలుగా ఉన్న వాటినన్నింటిని తిరిగి స్వాధీనం చేసుకునే వరకు యుద్ధ విరమణ ఉండరాదని మాజీ రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్, జనసంఘ అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారి వాజపాయ్‌లు పేర్కొన్నారు.

ఢిల్లీ పౌర మండలివారు ఏర్పాటు చేసిన బహిరంగసభలో వారు ప్రసంగించారు.

శ్రీ కె. ఎస్. గుప్తా సభకు అధ్యక్షత వహించారు. అమెరికా సప్తమ నౌకాదళం భారత్‌ను భయపెట్టజాలదని శ్రీ మీనన్, శ్రీ వాజపాయ్‌లు ఉద్ఘాటించారు. వియత్నాంలో అమెరికాకు పట్టిన గతి ప్రజలకు తెలుసునని వారు అన్నారు.

భారత పౌరులు బెదరింపులకు లొంగరని అమెరికా అధ్యక్షుడు తెలుసుకోవాలని శ్రీ వాజపాయ్ అన్నారు. వియత్నాం , దక్షిణ ఆఫ్రికాల విషయంలో అమెరికా సమితి తీర్మానాలను ఉల్లంఘించినదని చెప్పారు. జోక్యం కల్పించుకోవడానికి సమితి సర్వప్రతినిధిసభ తీర్మానం ఆధారం కాదన్నారు.

సమితి సభ్య దేశంగా ఇప్పుడుచైనా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించగలదని యుద్ధ ప్రాంతాన్ని విస్తరింపచేయడానికి అనుమతించదన్న ఆశాభావాన్ని శ్రీ వాజపాయ్ వ్యక్తపరచారు. సమితిలో భారత విదేశాంగమంత్రి చెప్పిన సమాధానంలో తాము సంతృప్తి చెందామన్నారు. భారత్ పాకిస్తాన్ భూభాగాన్ని స్వాధీన పరచుకోదలచలేదని చెప్పడం స్థిరంగానే ఉందన్నారు.

హిందూమహా సముద్రంలో సప్తమ నౌకాదళం ఉండరాదని భారత్ ఆక్షేపణ చెప్పరాదని ఆయితే కల్లోలిత ప్రాంతానికి అమెరికా దళాన్ని పంపరాదని శ్రీ కృష్ణమీనన్ అన్నారు. ఢాకా నుండి అమెరికనులను సురక్షితంగా తరలించడానికి భారత్, బంగ్లాదేశ్ లేదా అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థలు భాధ్యులన్నారు. దయా ధర్మ కార్యక్రమంపై అమెరికా సప్తమనౌకా దళాన్ని పంపవలసిన అవసరం లేదన్నారు.

చాంద్ రంగంలోని చికెన్ నెక్ ప్రాంతంలో నదిని దాటుకుని ముందుకు సాగిపోతున్న భారతగూర్కా పటాలం.

పంచాంగం

శ్రీవికారినామ సం. మార్గశిర బ. చతుర్థి 1971వ సం. డిసెంబరు 16 గురువారం: నక్షత్రం: చతుర్థశి: రా. 11.38, అమావాస్య: రా. 9.17, వర్జ్యం: రా. 1.45 మొదలు దుర్ముహూర్తము:

విశ్వావసు సం. మార్గశిర బ. చతుర్థశి శుక్రవారం నక్షత్రం: అమావాస్య: రా. 12.33, జ్యేష్ఠ: రా. 9.17, వర్జ్యం: రా. 5.38 మొదలు—

ఆంధ్రపత్రిక

ఖరులేఖలను యొవరించిన చిరునామా: యాజమాన్యము తన మనంబునకగు దా నొకటిని పేరుకునికి పాత్రులగువారు పరమ ధర్మవధములు క్విక్ (సుపోతరతము)

శ్రీవికారినామ సం. మార్గశిర బ. తదుర్దశి గురువారం

సమితిలో కొత్త ప్రయత్నాలు

భారత ఉపఖండం పరిస్థితిపై భద్రతామండలిలో అమెరికా తెచ్చిన తీర్మానాన్ని రష్యా వీటో చేసింది. ఆ తీర్మానాన్ని అమెరికా ప్రతినిధి ప్రవేశపెట్టిన దగ్గర నుంచీ దానికి ఆ గతి తప్పదని తెలుస్తూనేఉంది. అయినా దానిని అమెరికా ప్రతిపాదించడమే ఈ పరిస్థితిలో విచిత్రంగా కన్పిస్తుంది. వీటో చేయబడిన ఆ తీర్మానాన్ని గురించి మన అభిప్రాయం ఏమిటో మండలిలో శ్రీ స్వరణ్‌సింగ్ అతివిపులంగా వివరించారు. ఆ తీర్మానంలోని లోపాలను ఆయన చక్కగా వివరించారు. బ్రిటిష్ ప్రతినిధి, ఫ్రెంచి ప్రతినిధి తాము ఎందుకు ఆ తీర్మానం మీద వోటింగ్‌లో వోటు చేయకుండా ఉండిపోతున్నదీ వివరిస్తూ కొన్ని మాటలు అత్యంతము గమనార్హంగా ఉన్నాయి. అందరికీ ఆమోదయోగ్యం కాని, మండలి సభ్యులలో ఏకాభిప్రాయం కుదరని తీర్మానాన్ని తేవడమే నిష్ప్రయోజకం. అన్నింటికంటే భారత ఉపఖండంలోని వాస్తవ పరిస్థితులను పరిగణన చేయకుండా, ఏ దేశం ఎటువంటి ప్రయత్నం చేసినా, ఆ ప్రయత్నం విఫలం కాక తప్పదు.

ఒక విషయం అంటూ ప్రాదుర్భావం వెంది, అది ఒక తీవ్ర సమస్యగా రూపు దాల్చినప్పుడు దానిని గురించి బహు దేశాల అభిప్రాయాలు బహువిధాలుగా ఉండటం సహజం. కాని ఆ సమస్యను పరిష్కరించడానికి ప్రపంచాన్ని చక్కదిద్దే సంస్థలలో ప్రయత్నాలు దిగినప్పుడు, అప్పుడు అక్కడ వాస్తవాలను చూడకుండా ఒకానొక పెద్దదేశం తన స్వప్రయోజనమే ముఖ్య మనుకొని, ఆ సమస్యను గురించి బహుళ కథలు అల్లినంత మాత్రాన, అది పరిష్కారం కాదు; ఆ ప్రయత్నాన్ని ఎవ్వరూ హర్షించరు.

ఇటువంటి పరిస్థితిలోనే అమెరికా తీర్మానాన్ని రష్యా వీటో చేసింది. ఇప్పుడు బ్రిటన్, ఫ్రాన్స్‌లు భారత ఉపఖండం వ్యవహారాలను గురించి ఇంకో ప్రయత్నం మొదలు పెట్టినట్లు చెప్పబడుతున్నది. ఈలోగా మండలికి పారెంట్ ఒక ముసాయిదా తీర్మానాన్ని సమర్పించింది. అమెరికా వారు తాము ఇంకా ఏదో ప్రయత్నాలు చేస్తున్నామంటున్నారు. ఎవరి ప్రయత్నాలు ఏమైనా అవి ఉపఖండం వాస్తవ పరిస్థితులను గురించి, ఆ పరిస్థితులు ప్రాతిపదికగా మాత్రమే సాగవలసి ఉంటుంది. ఈ విషయాన్ని భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ మండలిలో తమ ప్రసంగంలో స్పష్టం చేశారు. మొత్తం సమస్యకు ఏకపక్ష వైఖరిని అమెరికా వహించడంవల్ల, బంగ్లాదేశ్ ప్రజల హక్కులను గుర్తించకపోవడంవల్ల అమెరికా ప్రయత్నాలు నిష్ప్రయోజనం అవుతున్నాయి.

ఉపఖండం వ్యవహారాలను గురించి గతరాత్రి మండలిలో తిరిగి చర్చ ప్రారంభమై, ఆ మోదయోగ్యంగా ఉండే సమాధానాన్ని గురించిన ప్రయత్నాలు కొనసాగేందుకు వీలుగా, ఆ చర్చను వాయిదా వేయడం జరిగింది. ఈ జరిగే ప్రయత్నాలు సజావుగా జరిగి, ఉపఖండంలో వాస్తవ పరిస్థితుల సమస్యాన్ని ప్రాతిపదికగా తీసుకొని, ఆ పరిస్థితులకు అనుగుణమైన పరిష్కారం సాధనకు ఆ రాజ్యాలు కృషిచేసినప్పుడే, ఆ కృషి, ఆ ప్రయత్నము సఫలం అవుతాయి.

సోవియెట్ ప్రథమ ఉప ప్రధానమంత్రి శ్రీ కుజ్నెత్సోవ్ రాష్ట్రపతి శ్రీ గిరిని కలుసుకున్నప్పటి చిత్రం

పాక్ జలాంతర్గాముల కోసం వేట

బొంబాయి, డిశంబరు 15: పాక్ జలాంతర్గాముల కోసం భారత నౌకాదళం వేటాడుతున్నదని భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ ఎస్. ఎం. నందా నేడిక్కడ చెప్పారు. పాక్ జలాంతర్గాములు తప్పించుకొని తిరుగుతూ ఇంకా చురుకుగా పనిచేస్తున్నాయి అని ఆయన అన్నారు.

భారత నౌకాదళం దురదృష్టవశాత్తు "కుర్రి" యుద్ధ నౌకను కోల్పోయినదని పాక్ జలాంతర్గాముల టార్పిడో దాడివల్ల ఇది జరిగినదని ఆయన తెలిపారు. యుద్ధం ఇంకా జరుగుతోంది. మనం విశ్రమించ దానికి వీలులేదు. మనం అప్రమత్తంలోగా ఉండాలి అని ఆయన అన్నారు. అడ్మిరల్ నందా మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌ను కలుసుకున్నారు.

భారత్–అమెరికా సంస్థ పదవికి శ్రీ మెహతా రాజీనామా

బొంబాయి, డిసెంబరు 15: అమెరికాలోని మాజీ భారత రాయబారి శ్రీ జి. ఎల్. మెహతా, పారిశ్రామిక నేత శ్రీ హరీష్‌మహేంద్రలు భారత— అమెరికా సంఘం కు రాజీనామా చేశారు. భారత అమెరికాల అవగాహన కోసం ఏర్పాటయిన సంస్థ అది. విద్యా సాంస్కృతిక సంస్థ.

నిక్సన్ ప్రభుత్వం వారి ప్రస్తుత వైఖరి వల్ల భారత— అమెరికనుల అవగాహన ప్రస్తుత పరిస్థితిలో సంఘం ఏపని చేయడం సాధ్యం కాదని కార్యవర్గం వారికి వారు తెలియజేశారు.

శ్రీ మెహతా ఆ సంఘానికి యావజ్జీవిత అధ్యక్షుడు. శ్రీ మహేంద్ర ఫ్యిక్యూటివ్ అధ్యక్షుడు. సంఘంతో తమ సంబంధాలను కొనసాగించవలసిందిగా కార్యవర్గం వారు శ్రీ మెహతా శ్రీ మహేంద్రలను కోరారు. శ్రీ మెహతా తమ రాజీనామా పత్రాన్ని ఉపసంహరించుకోలేదు.

బంగ్లాదేశ్ సమస్య పై భారత ప్రభుత్వం వైఖరిని కార్యవర్గం వారు సమర్థించారు.

"నిక్సన్ మాస్కో పర్యటన రద్దు కాదు"

వాషింగ్టన్, డిశంబరు 15: వచ్చే సంవత్సరం మే నెలలో మాస్కో పర్యటనేయ సంకల్పించిన అమెరికా అధ్యక్షులు నిక్సన్ అది రద్దు చేసుకోవాలనుకుంటున్నారన్న వార్తలను వైట్‌హౌస్ గత రాత్రి ఖండించింది. అయితే భారత పాకిస్తాన్, సంక్షోభంలో రష్యా వైఖరిపట్ల అమెరికా ఆందోళన చెందినదన్నమాటను మాత్రం వైట్ హౌస్ అంగీకరించింది.

భారత్–పాక్ వివాదం కారణంగా రష్యా, అమెరికా మధ్య క్లిష్ట స్థితి

న్యూయార్క్, డిశంబరు 16: భారత— పాకిస్తాన్ వివాదం పరిణతంగా ఇప్పుడు సోవియెట్— అమెరికా దేశాల సంబంధాల విషయంలో కొంత ఉద్రిక్తత కనిపిస్తున్నదని అమెరికా విదేశాంగ అధికారులు చేస్తున్న మదింపు వలన తెలుస్తున్నది.

రాగల నెలలో మాస్కోలో సత్సంబంధాలు పెంపొందించుకోవటానికి అమెరికా ప్రభుత్వము అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నది. వచ్చే మే నెలలో అమెరికా అధ్యక్షుడు మాస్కో పర్యటన జరిపినప్పుడు అమెరికా ప్రయత్నం పతాక స్థాయిని చేరుకుంటుందని అనుకుంటున్నారు. అయితే భారత్‌కు రష్యా నిరంతరం మద్దతు ఇవ్వటం అమెరికాకు చికాకు కలిగిస్తున్నది. రష్యా అనుసరిస్తున్న ఈ విధానం అధ్యక్షుడు నిక్సన్‌ను ఇరుకున పెట్టినట్లు భావిస్తున్నారు.

భారత్‌ను బలపరచటం కోసం సోవియెట్ అమెరికాతో తన సంబంధాలను మెరుగుపరచుకొనే అవకాశాన్ని సైతం వదులుకోవటానికి సిద్ధపడటం అమెరికా అధికారులకు ఆశ్చర్యం కలిగిస్తున్నది.



బంగ్లాదేశ్‌లో ఒకచోట నదిపై మన సైనిక ఇంజనీర్లు నిర్మించిన లోహపు వంతెన

పశ్చిమపాక్ సైనికుల తరలింపునకే అమెరికా సప్తమ నౌకాదళం ప్రయత్నం

వాషింగ్టన్‌లో భారత రాయబారి శ్రీ ఝా వెల్లడి: ఇది చాలా తీవ్రమైన విషయమని హెచ్చరిక

వాషింగ్టన్, డిసెంబర్ 15:

తూర్పుబెంగాల్ నుంచి పాకిస్తానీ సైనికులను, పౌరులను తరలించేందుకు అమెరికా యుద్ధ నౌకాదళం ఒకటి అగ్రస్థానాన్ని ఏర్పాటు చేయవచ్చునని భారత ప్రభుత్వానికి విశ్వసనీయమైన సమాచారం అందినట్లు అమెరికాలోని భారత రాయబారి శ్రీ ఎల్. కె. జా విన్న ఇక్కడ వెల్లడించారు.

అమెరికా యుద్ధ నౌకా దళం చేస్తున్న ఈ ప్రయత్నం పట్ల శ్రీ ఝా తీవ్రమైన ఆందోళనను ప్రకటించారు.

శ్రీ ఝా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ భారత ప్రభుత్వానికి అందిన సమాచారాన్ని అమెరికా విదేశీ వ్యవహారాల శాఖలో సమీపప్రాచ్య, దక్షిణాసియా వ్యవహారాల మంత్రి శ్రీ జోసెఫ్‌సిస్కోకు నివేదించానని, దీనిని ఆయన స్పష్టంగా ఖండించలేదని చెప్పారు.

అమెరికా అణుశక్తి చోదిత విమాన వాహక నౌక, "ఎంటర్‌ప్రైజ్" మరి కొన్ని ఇతర నౌకలతో కలసి దక్షిణ వియత్నాం తీరం నుంచి మలక్కా జలసంధి మీదుగా హిందూ మహాసముద్రం వేపుగా బయల్దేరిన దని, తూర్పు బెంగాల్‌లోని అమెరికన్ పౌరులనో లేక పశ్చిమ పాకిస్తానీ సైనికులను పాక్ పౌరులనో అది తరలించ దలచుకున్నదని తమ ప్రభుత్వానికి విశ్వసనీయ వర్గాల నుంచి వర్తమానం అందినదని ఆయన అన్నారు.

యుద్ధ ప్రాంతంనుంచి అమెరికన్‌లను ఖాళీ చేయించడంలో పూర్తి సహకారం ఇవ్వడానికి భారత ప్రభుత్వం ఇదివరకే సంసిద్ధత ప్రకటించి వున్న సమయంలో తూర్పు బెంగాల్‌లో మిగిలి వున్న కొద్ది మంది అమెరికన్లను తరలించడం కోసం అమెరికాకు చెందిన ఒక నౌకదళం భారత్ వేపుగా రావడం వింత అయిన విషయమేనని ఆయన పేర్కొన్నారు.

ఈ యుద్ధ నౌకల ప్రత్యామ్నాయలక్ష్యం పాకిస్తానీయులను తరలించడం కాగలదని ఆయన అన్నారు.

ఈ విషయాన్ని శ్రీ సిస్కో స్పష్టంగా ఖండించలేదని, అమెరికా కనుక అలాంటి చర్యకు దిగినట్లయితే అది చాలా తీవ్రమయిన వ్యవహారం కాగలదని ఆయన చెప్పారు.

"శ్రీ సిస్కో కనుక ఈ విషయాన్ని ఖండించి వుంటే నేనెంతో సంతోషంతో నా ప్రభుత్వానికి ఆ సంగతి తెలియ పరచి, మీకు తప్పు సమాచారం అందినదని చెప్పి వుండే వాడిని" అని ఆయన అన్నారు.

అమెరికా నౌకా దళం అలాంటి చర్యకు (పాకిస్తానీయులను తరలించడం) గురించి ఆలోచిస్తున్నదని ఆనుకోవడమే తన కెంతో అందోళనగా ఉన్నదని ఆయన తెలిపారు. తరలింపునకు సంబంధించిన ఏ ప్రతిపాదన అయినా వివాదానికి సంబంధించిన పక్షాలతో సంప్రతించి పొందవలసి వున్నదని ఆయన స్పష్టం చేశారు. అమెరికా నౌకా దళం హిందూ మహా సముద్రంలో ప్రవేశించడం "అనవసరమైన బల ప్రదర్శన" మాత్రమేనని ఆయన అన్నారు.

పాకిస్తానీ సైనికుల పౌరుల ప్రాణాలను కాపాడ వలసిన అవసరాన్ని పూర్తిగా గుర్తెరిగి వున్నదని ఆయన చెప్పారు.

బంగ్లాదేశ్ అధికారులతో తమ ప్రభుత్వము ఈ విషయం గురించి మాట్లాడినదని జెనీవా సంప్రదాయాలకు తాము కట్టుబడి ఉండగలమని వారు న్యాయిక్షీకి హామీ ఇచ్చారని ఆయన చెప్పారు.

రెడ్‌క్రాసువంటి అంతర్జాతీయ సంస్థలు ప్రతి ఒక్కరి క్షేమాన్ని చూసేందుకు అనుమతించడానికి భారత్ ప్రభుత్వము ఇష్టపడగలదని ఆయన తెలియజేశారు.

అయితే పశ్చిమరంగంలో యుద్ధం కొనసాగినంత కాలము తూర్పు బెంగాలులోని పాకిస్తానీ సైనిక దళాలు పశ్చిమ పాకిస్తానుకు పోవడానికి తాము అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు.

సోవియెట్ యూనియన్ ఉద్దేశాల గురించి అడుగగా యుద్ధమండలం సమీపంలో ఎక్కడ కూడా రష్యన్లెవ్వరూ సంచరించడానికి తమ ప్రభుత్వం అనుమతించబోదని కూడా శ్రీ ఝా సమాధానమిచ్చారు. భారత్‌లో రష్యా స్థావరాలుగాని, అగ్రశ్రేణి స్థావరాలు గాని ఉండాలని భారత ప్రభుత్వము కోరడం లేదని కూడా ఆయన తెలిపారు.

అమెరికా సప్తమ నౌకాదళం అగ్రస్థానాన్ని ఏర్పాటుచేయడానికి ప్రయత్నిస్తే భారత దేశం బలవంతంగా ఆ ప్రయత్నాన్ని నిరోధించగలదా అని అడుగగా ఈ దశలో ఈ ప్రశ్నకు సమాధానమివ్వబోనని ఆయన అన్నారు.

అమెరికా ఏకపక్షంగా ఎలాంటి చర్య తీసుకున్న పరిస్థితి మరింత ప్రమాదభరితమవుతుందని, భారత ప్రజానీకం అలాంటి చర్యను ఎన్నడూ హర్షించబోదని ఆయన పేర్కొన్నారు.

హిందూ మహాముద్రములో సోవియెట్ నౌకాదళానికి సమ ఉజ్జీగా ఉండడానికి అమెరికా సప్తమ నౌకా దళం వస్తున్నదని భారత్ భావిస్తున్నదా అని అడుగగా రష్యనులు యుద్ధ ప్రాంతం సమీపానికి ఎక్కడా రాబోరని శ్రీ ఝా చెప్పారు.

అమెరికా సప్తమ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలోకి రావడం భారత్‌కు అభ్యంతరకరం కాదని, అయితే పాకిస్తానీ సైనిక సిబ్బందిని తరలించడానికి అది వస్తున్నదన్న వార్తల గురించే తాము మాట్లాడుతున్నామని ఆయన అన్నారు.

యుద్ధ ప్రాంతంలో బలప్రయోగం ద్వారా పాక్ సైనిక సిబ్బందిని తరలించడానికి ప్రయత్నించినట్లయితే ఆ చర్యను మిత్ర చర్యగా పరిగణించడం జరుగబోదని ఆయన చెప్పారు. అలాంటి చర్య అనవసరమైన బలప్రదర్శనే కాగలదని ఆయన అన్నారు.

వ్యాఖ్యకు అమెరికా విదేశీ, రక్షణ శాఖల నిరాకరణ

తూర్పుబెంగాలునుంచి ప్రజలను తరలించడానికి అమెరికా విమాన వాహక నౌకను వినియోగించవచ్చునన్న వార్తలపై వ్యాఖ్య నించడానికి అమెరికా విదేశీ, రక్షణ వ్యవహారాల శాఖ వారు నిరాకరించారు.

భారత్‌తో అసలే బెడిసికొట్టి ఉన్న సంబంధాలు మరింత అధ్వాన్నమవుతాయేమోనన్న భయముతో, రక్షణ శాఖవారు ఎంటర్‌ప్రైజెస్ విమాన వాహక నౌకను ప్రజల తరలింపు కోసం వినియోగిస్తారా లేదా అన్న విషయమై పూర్తిగా మౌనంగా ఉన్నారు.

బారత్‌పై దాడి: పాక్ పైలట్లపై ఒత్తిడి

చెప్పినట్లు చేయకపోతే కూల్చివేస్తామని పాకిస్తాన్ విమాన దళాధిపతుల బెదరింపు

జలంధర్, డిశంబరు15: ఉత్తర్వులు వేయడం జరుగుతుంది జాగ్రత్త. మేరకు భారతదేశంలోని నిర్దిష్ట ప్రాంతాలపై దాడులు జరపక పోయినట్లయితే కూల్చివేస్తామని పాకిస్తాన్ విమాన దళాధిపతులు తమ వైమానికులను బెదరిస్తున్నారు.

పాకిస్తాన్ విమాన దళాధిపతులకు, వారి ప్రధాన కార్యాలయానికి మధ్య జరుగుతున్న సంభాషణలను భారతీయ సిగ్నలింగ్ సిబ్బంది సంగ్రహించినప్పుడు ఈ విషయం బయటపడింది.

భారత విమాన దళం ధాటికి జడిసిపోయిన పాకిస్తానీ వైమానికులు తమ లక్ష్యాలపై దాడులను సరిగా సాగించలేక పోవడానికి కొంగసాకులు చెబుతున్నారు.

పశ్చిమ రంగంలోని భారతీయ అగ్రశ్రేణి విమాన స్థావరంలోని అధికారి ఒకరు పి. టి. ఐ. విలేఖరికి యీ విషయాలను తెలియ జేస్తూ వాతావరణం సరిగ్గా లేకపోవడం వల్ల, లక్ష్యాలు సరిగ్గా కన్పించక పోవడంవల్ల తాము దాడులు అనుకున్నట్లుగా జరుపలేక పోతున్నామని దాడులు జరుపనిష్టంలేని పాక్ వైమానికులు సాకులు చెబుతున్నారని అన్నారు.

పాకిస్తానీ విమాన స్థావరం నుంచి ఒక వైమానికాధికారి పాక్ వైమానికులకు పంపిన సందేశాన్ని మన వారు సంగ్రహించారు. ఆ సందేశంలో ఇలా వున్నది. మీకే ఉత్తర్వులు నచ్చితే జారీ చేశామో ఆ ఉత్తర్వులను చచ్చినట్లు పాటించాలి. మీరు ఎక్కడకు పోతున్నదీ రాడార్‌లో కన్పిస్తుంది. మీరు సరిగ్గా ప్రవర్తించక పోతే రాడార్‌తో కలిపి వుంచిన రాకెట్లతో మిమ్మల్ని పేల్చి వేశారని తెలిపారు.

మన విమానాలు తిరిగి వస్తుండగా ఒక మిలటరీ రైలు వెనుక పాకిస్తానీ ప్యాసెంజర్ బోగీలు కనిపించినవని మిలటరీ రైలులో ఆయుధాలు, మందుగుండు వున్నదని మన వారు ప్రయాణికుల బోగీల జోలికి పోకుండా సైనిక సామగ్రిని, రైలు ఇంజన్‌ను ధ్వంసం చేశారని ఆయన అన్నారు.

పాకిస్తాన్ వైమానికుల పరిస్థితి ఇలా వుండగా భారతీయ వైమానికులు శత్రువులపై యుద్ధం జరుపడానికి ఎంతో సిద్ధంగాను, అప్రమత్తంగాను వుంటున్నారు.

డిశంబర్ 12వ తేదీ మధ్యాహ్నం 3—30 గంటలకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ప్రసంగాన్ని విన్న ముగ్గురు భారతీయ వైమానికులు వెంటనే యూనిఫారములు వేసుకుని యుద్ధానికి పోవడానికి సిద్ధపడ్డారని, పది నిముషాలలో దాడి హెచ్చరిక జరిగిందని, వారు ముగ్గురు తమ తమ యుద్ధవిమానాలలో ఆకాశంలోకి దూసుకు పోయారని, భారత వైమానిక దళాధికారి చెప్పారు.

మరో సంఘటనను ఆయన ఉదహరిస్తూ పెక్కుకవచ శకటాలతో ఒక పాకిస్తానీ రైలు సులేమాన్‌కీ వేపు వెడుతున్నట్లు వార్త వచ్చిందని, దానిలో మన విమానాలను పంపించామనీ, మన విమానాలు వెళ్లే సరికి రైలు ముందుకు సాగిపోయిందని, మన వైమానికులు ఎట్టకేలకు ఆ రైలు బాగా తెలుసుకుని, శత్రుశతఘ్నుల కాల్పులను కూడా లెక్కచేయకుండా రైలును ప్రేల్చివేశారని తెలిపారు.

మన విమానాలు తిరిగి వస్తుండగా ఒక మిలటరీ రైలు వెనుక పాకిస్తానీ ప్యాసెంజర్ బోగీలు కనిపించినవని మిలటరీ రైలులో ఆయుధాలు, మందుగుండు వున్నదని మన వారు ప్రయాణికుల బోగీల జోలికి పోకుండా సైనిక సామగ్రిని, రైలు ఇంజన్‌ను ధ్వంసం చేశారని ఆయన అన్నారు.

కాల్పుల విరమణకు భారత్ త్రిసూత్ర పథకం

భద్రతామండలిలో స్వరణ్‌సింగ్ వివరణ

ఐక్యరాజ్యసమితి, డిశంబరు 15: భారత పాకిస్తాన్ దేశాల మధ్య పోరాటాన్ని నిలువరించేందుకు భారత విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ మొన్న భద్రతామండలి సమావేశంలో త్రిసూత్ర పథకాన్ని ఒకటి సూచించారు.

భారత్—పాకిస్తాన్ దేశాల తక్షణం కాల్పులు విరమించి, సైన్యాలను ఉపసంహరించుకోవాలని సూచిస్తూ అమెరికా ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన చర్చకు ప్రత్యుత్తర మిస్తూ శ్రీ స్వరణ్‌సింగ్ ఈ పథకాన్ని సూచించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ సూచించిన పథకంలో ఉన్న అంశాలు: (1) ఈ విషయమై జరిగే చర్చలో నైనా బంగ్లాదేశ్ ప్రజలకు తమ వాదాన్ని వివరించే హక్కు ఉండాలి. (2) కాల్పుల విరమణకు జరిగే ఏర్పాట్లలో పాల్గొనే హక్కు బంగ్లాదేశ్ ప్రజలకు ఉండాలి. (3) 1970 డిశంబరు మాసంలో ఎన్నికైన బంగ్లాదేశ్ ప్రజా ప్రతినిధులు ఇదివరకే ప్రకటించిన రీతి బంగ్లాదేశ్ ప్రజల అభిమతానికి అనుగుణంగా రాజకీయ పరిష్కారం కనుగొనాలి.

ఈ ప్రధానాంశాలను ఒక సమగ్రమైన పథకంగా ఆమోదించినట్లయితే ఏలాంటి జాప్యం లేకుండా కాల్పుల విరమణ జరిపించవచ్చునని, సముచితమైన సమాలోచనల ద్వారా బంగ్లాదేశ్ నుంచి పాకిస్తానీ సాయుధ దళాలను, భారత సాయుధ దళాలను ఉపసంహరింప జేయవచ్చునని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే స్వర్ణబంగ్లా అటు పాకిస్తాన్‌కు కాని, ఇటు భారత దేశానికి కాని చెందినది కాదని గుర్తించాలన్నారు. స్వర్ణబంగ్లా బంగ్లాదేశ్ ప్రజలదేగాని, మరెవ్వరిదీ కాదు" అని కూడా ఆయన ఉద్ఘాటించారు.

రాజకీయ పరిష్కారాన్ని సాధించేందుకు ప్రయత్నాలు బాగా పురోగమించిన తరుణంలో పరిస్థితిని భారత దేశం, రెచ్చగొట్టిందని అమెరికా చేసిన ఆరోపణను ప్రస్తావించి, భారత దేశం తొందరపడి యుద్ధాన్ని తెచ్చిపెట్టినట్లు, అందువల్ల ప్రధాన బాధ్యత అదే వహించవలసి ఉన్నట్లు దీని భావంగా కనిపిస్తున్నదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

"అమెరికా ప్రతినిధి పాకిస్తాన్ పట్ల చూపుతున్న ఈ పక్షపాత దోరణి మాకు విభ్రాంతి, ఆశ్చర్యం కలిగించింది. అమెరికా తనకు తోచిన అభిప్రాయం ఏర్పరచుకోవచ్చు. తనకు తోచిన వ్యాఖ్యానాలు చేయవచ్చు" అని శ్రీ స్వరణ్‌సింగ్ తెల్పారు.

శ్రీ స్వరణ్‌సింగ్ ఇంకా యిలా అన్నారు: "బంగ్లాదేశ్‌లో ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఆమోదనీయమైన రాజకీయ పరిష్కారం సాధించాలని భారతదేశం ఆది నుంచి చెబుతూనే ఉన్నది. గత సెప్టెంబరు మాసంలో అమెరికా అధ్యక్షునకు నేను ఈ విషయం మనవి చేశాను. ఈ సమస్యను సత్వరం పరిష్కరించవలసిన అవశ్యకతను వివరించడానికి భారతప్రధాన మంత్రి కూడా అమెరికా వచ్చారు.

అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్ షేక్ ముజిబుర్‌రహ్మాన్‌ను విడుదల చేసినట్లయితే పరిస్థితి దానికంతట అది కొంతవరకు కుదుటపడి, శాంతియుత రాజకీయ పరిష్కార సాధనకు దారి ఏర్పడు తుందని కూడా మేము సూచించాం."

"కాని ఇన్ని మాసాలు గడిచినప్పటికీ, అమెరికా దవుత్యర్థిత్వా సాధించిన ఫలితమేమిటి? అమెరికా ప్రభుత్వం స్వయంగా చేసిన ప్రకటనను బట్టి, షేక్ ముజిబుర్‌రహ్మాన్‌ను చూసేందుకు కూడా అమెరికా ప్రతినిధికి అనుమతి లభించ లేదని తెలుస్తోంది. షేక్ ముజిబుర్‌రహ్మాన్ తరపున పని చేస్తున్న న్యాయవాదిని కలుసుకునేందుకు మాత్రమే అధ్యక్షుడు యాహ్యాఖాన్ అమెరికాను అనుమతించారు.

"అధ్యక్షుడు యాహ్యాఖాన్ మంజూరు చేసిన శః ప్రత్యేక సదుపాయాన్ని అమెరికా ఇంతవరకు వినియోగించుకో గలిగిందో లేదో తెలియదు. మనకు ఆ విషయం చెప్పడం జరుగ లేదు. అమెరికా ప్రతినిధిని ఈ ప్రశ్న అడిగే హక్కు మనకు ఉన్నది.

"షేక్‌ముజిబుర్‌రహ్మాన్ పేర్కొనే వ్యక్తిత్వ చర్చలు జరిపేందుకు ఒకరిని నియమించే విషయం పరిశీలించడానికి అధ్యక్షుడు యాహ్యాఖాన్ సిద్ధంగా వున్నట్లు, అమెరికా ప్రతినిధి ప్రకటించారు. అంటే పాకిస్తాన్ అధ్యక్ష పదవిని గాని ప్రధాన మంత్రి పదవిని స్వీకరించడానికి అర్హత గలిగిన షేక్ ముజిబుర్ కారాగారంలో స్రుగ్గుతూ ఏమి జరుగుతున్నదో తెలుసుకోలేని పరిస్థితిలో ఉండగా ఈ చర్చలు జరుగుతాయన్న మాట. ముజిబ్ ప్రతినిధి అని చెప్పబడే వ్యక్తి నిజంగా ఆయన ప్రతినిధో, అధ్యక్షుడు యాహ్యాఖాన్ ప్రతినిధో ఎవరికీ అంతు బట్టకుండా ఉంటుంది.

అధ్యక్షుడుయాహ్యాఖాన్ గొప్ప అవుదార్యంతో చేసిన ఈ ప్రతిపాదన గూర్చి వేరే వ్యాఖ్యానించవలసిన పని లేదు. ఇది అమెరికా ప్రభుత్వానికి సంతృప్తి కలిగించి వుండ వచ్చుగాని, బంగ్లాదేశ్‌లో మాత్రం ఎవరికీ సంతృప్తి కలిగించలేదు.

రాజకీయ పరిష్కార సాధనకు అధ్యక్షుడు యాహ్యాఖాన్ వద్ద నుంచి అమెరికా ప్రభుత్వం రాబట్టగల ప్రతిపాదనల తీరు ఇలా వుండగా, వాస్తవ విషయాలు ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. అధ్యక్షుడు యాహ్యాఖాన్ ప్రజల అభీష్టాన్ని ధిక్కరిస్తూ బుద్ధిపూర్వకంగా పెక్కు చర్యలు తీసుకున్నారు. అవామీలీగ్‌ను నిషేధించారు. జాతీయ శాసన సభలో అవామీలీగ్ గెలుచుకున్న 167 స్థానాలలో 78 స్థానాలు ఎన్నికలు చెల్లవని ప్రకటించారు. అట్లా భారీ అయిన స్థానాలకు మరొకా ఎన్నికలు జరిపించారు. డిశంబరు 27వ తేదీ నాటికి బర తొత్తులు దేశద్రోహికి అధికారం బదలీ చేస్తామని ఆయన వాగ్దానం చేశారు.

అలాంటి తొత్తులు, దేశద్రోహులు ఏర్పాటు చేసే ప్రభుత్వం పశ్చిమ పాకిస్తానీ సైన్యం మద్దతు లేకుండా ఒక్క రోజు కూడా బంగ్లాదేశ్‌లో మనజాలదు.

వాస్తవానికి అలాంటి వారిపై ప్రజల ఆగ్రహం ఎంతగా పెచ్చుమీరిందంటే, వారికీ వారి ఇళ్లలోనే పాకిస్తానీ పోలీసులు సాయుధ దళాలు రక్షణ యివ్వవలసి వస్తున్నది.

అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్ షేక్ ముజిబుర్‌రహ్మాన్‌ను విడుదల చేసినట్లయితే పరిస్థితి దానికంతట అది కొంతవరకు కుదుటపడి, శాంతియుత రాజకీయ పరిష్కార సాధనకు దారి ఏర్పడు తుందని కూడా శ్రీ స్వరణ్‌సింగ్ ఇంకా చెప్పారు: పాకిస్తానీ దురాక్రమణను, అది కాశ్మీర్‌లోగాని స్వీంది, భారత దేశంలో మరోచోట కానివ్వండి తిప్పికొట్టడానికి మేము బలప్రయోగం జరపడం తథ్యం. ఇందుకు సందేహమేమీ లేదు. కాల్పుల విరమణరేఖను అతిక్రమించింది అతిక్రమిస్తున్నది పాకిస్తాన్. ఈ సంవత్సరం మార్చి మాసాంతంనుంచి నవంబరు మాసాంతంవరకు పాకిస్తానీ దళాలు కాల్పుల విరమణ రేఖను అతిక్రమించడం గూర్చి సమితి సైనిక పరిశీలకులకు మేము సుమారు వెయ్యిసార్లు చేసిన ఫిర్యాదులే ఈ విషయాన్ని నిరూపిస్తున్నాయి. డిసెంబరు 3వ తేదీన పాకిస్తాన్ కాల్పుల విరమణ రేఖను ఉల్లంఘించిన విషయాన్ని సమితి పరిశీలకుల బృందం నివేదిక ద్వారా తెలిపింది.

ఈ దుర్ఘటనకు, తత్ఫలితంగా ఉత్పన్నమైన పరిణామాలకు మూలకారణాలను పరిష్కరించడానికి ప్రయత్నించి బదులు వాస్తవ విషయాలు ఏమిటో కూడా తెలుసుకోవకుండా అమెరికా ప్రభుత్వం, ఇందుకు బాధ్యత వహించవలసి ఉన్న పాకిస్తాన్‌ను విడిచిపెట్టి, భారత దేశమే ఇందుకు ప్రధానంగా బాధ్యత వహించాలని నిందించడం భారత్‌కు విభ్రాంతి, ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఇప్పటికైన అమెరికావంటి గొప్పదేశం, చర్యలు తన మాట నెగ్గించుకోవడానికి ప్రయత్నించి, అసలే జటిలంగా ఉన్న పరిస్థితిని మరింత జటిలం చేయదని ఆశిస్తున్నాం.

భారతదేశం కాల్పులు విరమించి, సైన్యాలను ఉపసంహరించాలని సూచిస్తూ అమెరికా చేసిన ప్రతిపాదన పక్షపాత దోరణిని వ్యక్తం చేస్తున్నది. తీర్మానం ఉద్దేశం రాజకీయ పరిష్కారం కనుగొనడం వాంఛనీయమని శుష్కప్రియాలు పల్కినప్పటికీ, ఆ పవిత్ర వాంఛను ఎలా అమలు చేయాలో తీర్మానం సూచించలేదు. బంగ్లాదేశ్ ఉనికిని, హక్కులను విధులను గుర్తించనివీ కాల్పుల విరమణ ఒప్పందం అమలుకాదు. దానివల్ల ప్రయోజనం కూడా ఉండదు.

బంగ్లాదేశ్‌లో గత తొమ్మిది మాసాలలో మానవ హక్కుల ఉల్లంఘన జరిగినంత భాగీ ఎత్తున సమితి నియామావళి రూపాలిని దరిమిలాముగు పెద్దదూ జరుగలేదు. ప్రపంచం ఈ విషయాని గురి ఎంది.

దినఫలం

నూతన వ

భారత్ పాక్ యుద్ధ విరమణ:

మండలిలో పోలెండ్, ఫ్రాన్స్, బ్రిటన్‌ల తీర్మానాలు

కాల నిర్ణయం లేకుండా సమావేశం వాయిదా

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, డిశంబర్ 15: ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తదుపరి సమావేశానికి కాలనిర్ణయం జరుగ లేదు.

భద్రతా మండలి నిన్న కొద్దిసేపు సమావేశమయినది. భారత్, పాకిస్తాన్‌లు నష్టం అందరికి ఆమోదకరమైన తీర్మానాన్ని రూపొందించే ప్రయత్నాలను తెరవెనుక కొనసాగించడానికి సభ్యదేశాలకు తగు వ్యవధి యివ్వడం కోసం ఈ సమావేశాన్ని వాయిదా వేశారు.

సభ్యదేశాలనంప్రదింపులలోతగినసంకటపురోగతి జరిగిందన్నసమ్మకం కలిగినప్పుడు మండలిసమావేశాన్ని ఏర్పాటు చేసే అధికారాన్ని మండలి అధ్యక్షుడు ఇస్మేల్ షేలర్—కామారా(సియారలియోన్)కు ఇచ్చారు.

ఇది ఇలా వుండగా భారత ఉపఖండంలో యుద్ధాన్ని అంతమొందించడానికి ఉద్దేశించిన రెండు వేర్వేరు ప్రతిపాదనలు నిన్న రంగంలో బాగా ప్రచారంలో వున్నాయి. ఇందులో మొదటిదానిని పోలెండ్, రెండోదానిని బ్రిటన్, ఫ్రాన్స్‌లు కలిసి చేశాయి.

ఇటలీ, జపాన్‌లు కలిసి ప్రతిపాదించిన తీర్మానం కూడా రంగంలో వున్నది కాని పరిస్థితిలోని వాస్తవ విషయాలను అది పరిగణన లోకి తీసుకోనందువల్ల సభ్యదేశాలలో దీనిపట్ల సుముఖత్వం అంతగా లేదు.

పోలెండ్ వాస్తవ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని తన తీర్మానాన్ని రూపొందించింది. తూర్పు రంగంలో (బంగ్లాదేశ్‌లో) అధికారాన్ని షేక్ ముజిబుర్‌రెహమాన్ నాయకత్వాలగల, చట్ట బద్ధంగా ఎన్నికయిన ప్రజా ప్రతినిధులకు అప్పగించాలని, షేక్ ముజిబుర్ రెహమాన్‌ను వెంటనే విడుదల చేయాలని, తూర్పు రంగంలో ప్రస్తుత స్థితిపట్టుకుని పాకిస్తానీ సాయుధ దళాల ఉపసంహరణకు వీలుగా ఆరంభంలో యుద్ధ విరమణ జరగాలని పోలెండ్ తన తీర్మానంలో కోరింది.

బ్రిటన్, ఫ్రాన్స్‌ల తీర్మానం స్వరూప స్వభావాలు వెల్లడి కాలేదు. అయితే రక్తపాతం నివారణతో పాటు రాజకీయ పరిష్కారం జరగాలని కూడా ఆ తీర్మానంలో పేర్కొన్నట్లు భావిస్తున్నారు.

తీర్మానాలను ప్రతిపాదించిన దేశాల ప్రతినిధులు భారత్ విదేశాంగ మంత్రి శ్రీస్వరణ్‌సింగ్‌తో సంప్రతింపులు జరిపారు. పాకిస్తాన్ ఉపప్రధాని జుల్ఫీకర్‌అలీభుట్టో చైనా ప్రతినిధులతో నిరంతరమైన సమావేశం జరుపుతున్నారు. యుద్ధ విరమణకు సంబంధించి ఏదో ఏర్పాటు నయినా బంగ్లాదేశ్ ప్రతినిధులను కోరుతుంది. బంగ్లాదేశ్‌లో ప్రజల ఎన్నికయిన ప్రజాప్రతినిధుల బదిలీకు అనుగుణంగానే రాజకీయ పరిష్కారం జరగాలని కూడా భారత్ చెబుతోంది. ఈ అంశాల దృష్ట్యా భారత్‌పై తీర్మానాలు పరిశీలిస్తోంది.

అమెరికా కూడా దాకా పతనం జరిగే లోపుగా పోరు విరమణ కోసం ఆఖరిక్షణంలో దౌత్య రంగంలో మరో కొత్త కృషిప్రారంభించినట్లు తెలిసింది. సమితి ప్రధాన కార్యాలయం వద్ద నిన్నటి రోజంతా సంప్రతింపులు జరిగాయని వాషింగ్టన్‌లో అధికార ప్రతినిధి చెప్పారు.

బ్రిటన్ తీర్మానంలో సేనల ఉపసంహరణ ప్రసక్తి లేదని తెలిసింది.

విజయవాడలో 21 కలరా కేసులు

అదనపు ఆరోగ్యసిబ్బంది నియామకం

విజయవాడ, డిసెంబరు 15: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదరవ్యాధి పీడితులుగా చేరిన 149 కేసులలోను 21 కేసులు కలరా కేసులుగా గుర్తింపబడ్డాయని మున్సిపల్ ఆరోగ్యశాఖాధికారి శ్రీ పి. శివరామకృష్ణారావు ప్రకటించారు.

కృష్ణాజిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి యీ అంటు జాడ్యాన్ని అదుపులో పెట్టటానికి యిక్కడికి ప్రత్యేకంగా 54 మంది ఆరోగ్య ఇన్‌స్పెక్టర్లను పంపారని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో యీ కేసులకు విడిగా చేయబడిన 3 పెద్దకు తోడు యిపుడు మరొక పెద్ద నిర్మింపబడిందని అదనపు నీళ్ల సంపులు కూడా నిర్మాణం చేయబడ్డాయని మున్సిపల్ వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సంపిన అదనపు సిబ్బంది రాత్రింబగళ్లు 24 గంటలు చికిత్స చేస్తున్నారని ఆయన వివరం చేశారు.

ఆసుపత్రిలో యీ వ్యాధి ఎక్కువగా వ్యాపించిన నగరంలోని లంకలు, గవర్నర్‌పేట, బస్టాండ్ ప్రాంతాల మొదలైన ప్రాంతాలను, మున్సిపల్ కమిషనర్ ఎం. ఎస్. చార్యులు, పూర్వ పంచాయతీ ఆరోగ్యశాఖాధికారి డా. సందర్శించి ప్రజలకు హెచ్చరిక చేశారు.

పట్టణంలో 50 నీటి బావులు వేశారు. ఈ వ్యాధికి గురైన వారికి యిరుగు పొరుగు వారికి 1678 సంబంధిత చికిత్స చేశారు.

ఎంటర్‌ప్రైజ్ నౌక

ముక్తివాహిని సైన్యాధిపతి నిశిత విమర్శ

గౌహతి, డిశంబరు 15 : అమెరికా క్రమ్మనొకాలజగ్గాని బంగాళాఖాతంలోకి పంపించటంలో అమెరికా దుష్టత్వం భారత్ బంగ్లాదేశ్‌లకు తన ఆగ్రహోపేతాన్ని చూపించి బెదిరించటమేనని" ముక్తివాహిని సైన్యాధిపతి కర్నల్ ఉప్మాని అన్నారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ ఆగమనం

అధిష్ఠానవర్గంతో చర్చల నిమిత్తం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిసెంబరు 15 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకు, అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు సమస్య గురించి, కాంగ్రెస్ అధిష్ఠానవర్గంతో సంప్రతింపులు జరిపే నిమిత్తం, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇవ్వేళ ఉదయం ఇక్కడకు వచ్చారు.

శ్రీ పి. నరసారెడ్డి అధ్యక్షత క్రింద ఎ. పి. సి. సి. ని రద్దుచేసి రెండునెలలు దాటినా, ఆంధ్ర కాంగ్రెసు నాయకులలో ఏకీభావం లేక ఇంతదాకా కొత్త కమిటీని ఏర్పాటు చేయుట సాధ్యం కాలేదు.

చిట్ట చివరకు అడ్‌హాక్ కమిటీ సభ్యులు ఏకగ్రీవ జాబితాను అధిష్ఠాన వర్గానికి సమర్పించగా, అడ్‌హాక్ కమిటీ సభ్యుల సంఖ్య విపరీతంగా వున్నదనీ, 80 మంది సభ్యులు వుండటం గందరగోళంగా వుంటుందనీ, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తమ చిరాకు వ్యక్తం చేశారు.

అడ్‌హాక్ కమిటీ సభ్యుల సంఖ్య నయినా తగ్గించాలి, లేక, కార్యవర్గాన్నయినా నియమించాలని ప్రధాన మంత్రి సూచించారు. తదనుగుణంగా, ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు, 36 మంది సభ్యులతో ఒక కార్యవర్గం జాబితాను కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి ఆమోదం పొందే నిమిత్తం అందజేశారు.

ముఖ్యమంత్రి సమర్పించిన కార్యవర్గం జాబితాను, కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో చర్చించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యతో సంప్రదించి, జాబితాను ఖరారు చేయవలసిందనీ, ప్రధాన మంత్రి శ్రీ దీక్షిత్‌ను కోరినట్లు అభిజ్ఞవర్గాలు పేర్కొనినవి. అయిదు రోజులబట్టి శ్రీ సంజీవయ్య ఆస్వస్థులుగా వుంటంచేత, ఆయనతో మాట్లాడటం శ్రీ దీక్షిత్‌కు కుదరలేదు.

శ్రీ వి. బి. రాజుతోను, శ్రీ కొత్త రఘురామయ్యతోను, శ్రీ దీక్షిత్ ఈ జాబితా గురించి చర్చించారు.

అమెరికా నౌకాబలగం పరిధి విస్తరణ

ఫిలిప్పీన్స్ అధ్యక్షుని వెల్లడి

మనిలా, డిసెంబరు 15 : పసిఫిక్ మహాసముద్రంలో అమెరికన్ బలగాల పరిధి, "భారత్ పాకిస్తాన్‌లు రెండింటినీ" చేర్చడం కోసం భారత్‌కు పశ్చిమ ప్రాంతం వరకు విస్తరించబడిందని ఈ బలగాల కమాండర్ అడ్మిరల్ జాన్స్ మికియన్ తెలిపినట్లు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఇ. మార్కోస్ నేడు చెప్పారు.

అమెరికా—ఫిలిప్పీన్స్ పరస్పర రక్షణ మండలి మామూలు సమావేశం సందర్భంగా శ్రీ మార్కోస్, అడ్మిరల్ మికైన్ గత సోమవారంనాడు ఇక్కడ కలుసుకున్నారు.

ఆగ్నేయాసియా రక్షణవ్యవస్థ(సియాటో) లోని అమెరికా మిత్రరాజ్యాలలో ఫిలిప్పీన్స్ ఒకటి.

---:o:---

కువైట్, డిశంబర 15 : కువైట్‌లోని ఆరబ్ జాతీయ పార్లమెంటరీ పార్టీ నాయకుడు డా: అహ్మదుల్‌ఖతీబ్, అధ్యక్షుడు యాహ్యాఖాన్ నిరంకుశ, ఆశ్రిత పక్షపాత ప్రభుత్వాన్ని విమర్శించారు.

యాహ్యాఖాన్ విధానాలు దాదాపు ఐదు లక్షల మంది ముస్లింల మృతి, 120 లక్షల మంది జనాన్ని వారి ఇళ్ళ నుంచి తరిమి వేయడానికి దారి తీసిన వని కూడా ఆయన అన్నారు.

చాంద్ రంగంలో మన విమాన విధ్వంసక శతఘ్ని బృందం పాకిస్తానీ శాబర్‌జెట్ విమానాన్ని కూల్చిన దృశ్యం

బంగాళాఖాతంలో అమెరికా సప్తమ నౌకా దళం: పార్లమెంటులో ఆందోళన

ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని సభ్యుల పట్టుదల

న్యూఢిల్లీ, డిశంబరు 15 : అమెరికా సప్తమ నౌకాదళం బంగాళాఖాతంలో ప్రవేశించినట్లు వెలువడిన వార్తల దృష్ట్యా ప్రభుత్వము ఒక ప్రకటన చేయాలని ఈ వేళ పార్లమెంటు ఉభయ సభలలో సభ్యులు కోరారు.

అయితే ఈ సందర్భములో ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదు.

లోక్‌సభలో ఈ విషయం ప్రస్తావించిన సభ్యులకు ఉపసభాపతి శ్రీ జి. జి. స్వెల్ ప్రత్యుత్తరమిస్తూ, వారిలోని ప్రయోజనాన్ని ప్రభుత్వానికి తెలియజేయగలమని అన్నారు.

రాజ్యసభలో ఉపాధ్యక్షుడు శ్రీ బి. డి. ఖోబర్‌గాడె సభ్యులు వ్యక్తం చేసిన "తీవ్ర ఆందోళనను" ప్రస్తావించి, ప్రభుత్వము ఈ సందర్భంలో ఉన్న విషయాన్నియదాతథంగా సభవారికి, దేశానికి తెలియజేయడం మంచిది అన్నారు.

బంగాళాఖాతంలో అమెరికా సప్తమ నౌకాదళం ప్రవేశించినట్లు వెలువడిన వార్తలపై ప్రభుత్వము ఒక ప్రకటన చేయాలని లోక్‌సభలో శ్రీయుతులు సమర్ గుహ (సోష) మధుదండవాటే (సోష.) ఎస్. ఎం. బెనర్జీ కోరారు.

ఈ సందర్భములో భారతదేశానికి అమెరికా నుంచి వర్తమానం ఏమయినా వచ్చిందా? అనివారు అడిగారు. ఈ సమస్యపై సమితిలోని భారత ప్రతినిధి అనుసరించిన వైఖరి ఏమిటో కూడా వారు తెలుసుకోవాలనుకున్నారు.

సమితిలో సభ్యత్వం కల ఒక దేశం ఒక స్థానిక యుద్ధాన్ని ప్రపంచ యుద్ధంగా మార్చడానికి చేస్తున్న ఈ ప్రయత్నము తీవ్రమైనదిగా ప్రభుత్వము పరిగణించాలని కూడా శ్రీ దండవాటే అన్నారు.

రాజ్యసభలో శ్రీ నిరంజన్‌వర్మ (జనసంఘం) ఈ విషయం ప్రస్తావించారు. చైనకు చెందిన 20 జలాంతర్గాములు హిందూమహాసముద్రములో ఉన్నట్లు వెలువడిన వార్తలను పేర్కొంటూ, ప్రభుత్వము ప్రజల మనస్సులలో సందేహాలను తొలగించేందుకు ఒక ప్రకటన చేయాలని కోరారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేశ్ గుప్తా ప్రసంగిస్తూ, పాకిస్తానీ సిబ్బంది లొంగిపోకుండా చూచేందుకే అమెరికా సప్తమ నౌకాదళం వచ్చిందని అన్నారు. "అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించి ఈ నౌకాదళం ఇక్కడకు వచ్చింది. ఈ విషయం గ్రహించాలి. దానిని దెబ్బతీసే హక్కు మనకు ఉన్నది" అని కూడా ఆయన అన్నారు.

అమెరికా ప్రభుత్వము పాకిస్తాన్‌కు బాహాటంగా సహాయం చేస్తున్నందున మన ప్రభుత్వానికి ధైర్యం ఉంటే అమెరికాతో దౌత్య సంబంధాలు రద్దు చేసుకోవాలని శ్రీ రాజనారాయణ్ (సోష) అన్నారు.

ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలన్న సూచనను శ్రీయుతులు కృష్ణకాంత్, నవల్ కిశోర్, అర్జున్‌అరోరా బలపరిచారు.

శ్రీ ఎ. డి. మణి (ఇండి) ప్రసంగిస్తూ అమెరికా అభిప్రాయాలను మనం ఖాతరు చేయనవసరం లేదనీ, సప్తమ నౌకాదళం బంగాళాఖాతంలో ప్రవేశించడం "శత్రుచర్య, అమిత్ర చర్య"అని అన్నారు.

ప్రభుత్వం ఇంతవరకు ఈ విషయమై ఒక ప్రకటన చేయక పోవడం పట్ల శ్రీ లోక్‌నాథ్ మిశ్రా (స్వతంత్ర) ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అమెరికా ఖచ్చితంగా ఉద్రిక్తత సృష్టిస్తోంది. సప్తమ నౌకాదళం బంగాళాఖాతంలో ప్రవేశించి ఉంటే, అది అమిత్ర చర్య అని కూడా ఆయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో బీహారీ ముస్లింలకు తదితర అల్పసంఖ్యాక వర్గాల వారికి ఏలాంటి ముప్పు వాటిల్లుతుందోనని అమెరికా ఆందోళన చెందు తున్నదనీ, వారిని కాపాడేందుకు కాల్పుల విరమణ జరగాలనీ కోరుతున్నదనీ అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న వాషింగ్టన్‌లో చెప్పారు.

మార్చి 25వ తేదీ నుంచి యాహ్యాఖాన్ సైనికులు ముస్లింలను, హిందువులను, క్రైస్తవులను పూచకోత కోస్తుంటే అమెరికా విదేశాంగశాఖ ఏలాంటి ఆందోళన వ్యక్తం చేయక పోవడాన్ని న్యూఢిల్లీలో పరిశీలకులు గమనించారు.

కొన్ని యితరపోట్ల సంక్షోభం సంభవించినప్పుడు అమెరికన్లను రానివారినిరక్షించేందుకు కృషిలో అమెరికా పాల్గొని ఉన్నప్పటికీ, ఇప్పుడు అది ఓపోరీలను తరలించే విషయం ఆలోచిస్తున్నదో లేదో విదేశాంగ శాఖ ప్రతినిధి శ్రీ రాబర్ట్ జె. మెక్లోస్కీ అన్నట్లు యు. పి. ఐ. వార్తా సంస్థ తెల్పింది.

తూర్పు పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాక వర్గాలను గూర్చి, ఇతర పౌరులను గూర్చి మేము ఆందోళన చెందుతున్నాం. కాల్పుల విరమణ జరగాలని కోరడం లో అమెరికా చొరవ తీసుకొనడానికి ఇది ప్రధాన కారణం. పోరాటం కొనసాగితే, నిహతుల సంఖ్య కూడా చాలా హెచ్చుగా ఉంటుంది."అని ఆయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో బీహారీ ముస్లింల సంగతి ప్రత్యేకించి తమ దృష్టిలో ఉన్నదని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ మెక్‌లోస్కీ చెప్పారు.

పాకిస్తాన్ నుంచి అమెరికా పౌరులను ఖాళీ చేయించే ఆలోచన అమెరికాకు ప్రస్తుతానికి లేదని కూడా ఆయన తెలియజేశారు.

కంగారు అనవసరం: లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 15 : అమెరికా సప్తమనౌకాదళం సంచలనం వలన కంగారు పడనవసరం లేదని లోక్ సభలో సభ్యులకు నేడు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ సలహా యిచ్చారు.

ఈ అంశంపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని ప్రతిపక్ష సభ్యులు చేసిన గట్టి విజ్ఞప్తికి సమాధానంగా ఆయన ప్రసంగిస్తూ సరియైన సమయంలో యీ అంశంపై ప్రభుత్వం సభలో ఒక ప్రకటన చేస్తుందని శ్రీ రాజబహదూర్ అన్నారు.

ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని శ్రీయుతులు ఎ. బి. వాజపాయి (జనసంఘం) పంజాబాలే (ఎస్.ఒ.సి.), హెచ్. ఎన్. ముఖర్జీ (సి. పి. ఐ.), ఎస్. ఎస్. మిశ్రా (సం.కాం.) భోతిర్మయి బసు (సి. పి. ఐ.)లు గట్టిగా కోరారు.

మునుపు కుర్చబడిన యీ యుద్ధంలో పాకిస్తాన్‌కు సహాయం చేయాలని దౌత్య రీత్యాను యితరత్రాను అమెరికా, చైనాలు ప్రయత్నం చేస్తున్నట్లు శ్రీ వాజపాయి అన్నారు.

'బంగాళాఖాతంలో ఎంటర్ ప్రైయిజ్'

సమితి లాబీ వర్గాలలో తీవ్ర ఆందోళన

సమితి(న్యూయార్క్), డిశంబరు 15: అమెరికన్ "సప్తమ ఎం" యుద్ధ నౌక ఎంటర్ ప్రైయిజను బంగాళాఖాతానికి అమెరికా పంపుతున్న విషయంపై మిన్న సమితి లాబీవర్గాలు అత్యంత తీవ్రంగా చర్చించుకున్నాయి.

ఈ విధంగా అమెరికా నౌకాబలాన్ని తరలించటంలో గల అంతర్మర్మంపై సమితిలాబీ వర్గాలలో ఆసక్తికరమైన తర్జనభర్జనలు జరిగాయి. వాల్‌స్ట్రీట్ జర్నల్ ఈ సంఘటనపై వ్యాఖ్యానిస్తూ ఈ చర్య మరీ పాత పురాణ దోరణులను తెలిపి తక్కువ ఆలోచనలతో కూడుకున్నదిగాను ఉన్నది" అని పేర్కొన్నది.

ఆనలు ఈ యుద్ధ నౌకను పంపటం కేవలం డక్కాలో చిక్కుపడి ఉన్న అమెరికన్ పౌరులను తీసుకుపోవడానికేనా? అన్న సందేహాన్ని కూడా ఈ పత్రిక వెలిబుచ్చింది. డాకాలోగల చాలామంది పోయిన వారాంతంలోనే నగరాన్ని వదలిపోయినారని, ఇప్పుడు నౌక ఆ సాకుపై బంగాళాఖాతములో ప్రవేశం చేస్తున్నదేమోనన్న శంకను ఈ పత్రిక వెలిబుచ్చింది.

ఆనవసరంగా కోక్యం చేసుకోకుండా ఉండదల్చుకుంటే భారత పాకిస్తానీల యుద్ధమే అందుకు సరి అయినది. భారత పాక్ యుద్ధంనుంచి అమెరికా దూరంగా ఉండటం మంచిది. ఎందుకంటే ఈ పోరాటములో విజేతలంటూ ఉండరు.

భారత్ పాక్ పోరులో మధ్యవర్తిత్వానికి మలేసియా విముఖత

కౌలాలంపూర్, డిసెంబరు 15 : భారత్—పాకిస్తాన్ యుద్ధం విషయంలో మధ్యవర్తిత్వం నెరపవలసిందని, మలేసియాను పాకిస్తాన్ కోరినప్పటికీ మలేసియా మధ్యవర్తిత్వం వెరవజాలదని, ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ ప్రత్యేకదూత శ్రీ మియాన్ జయాఉద్దీన్ నిన్న ఇక్కడకు రావడంపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ప్రస్తుత యుద్ధంలో ఏవరిపక్షం వహించడానికి మలేసియా సిద్ధంగా లేదని, ఉభయ దేశాలు తమ విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని మలేసియా ప్రధాని టున్ అబ్దుల్ రజాక్ ఇటీవల కోరినప్పటికీ మలేసియా విబంధ వైఖరికి గట్టిగా కట్టుబడి వున్నదని, ఆయన తెలిపారు.

---:o:---

పాకిస్తాన్‌కు వెంటనే ప్రత్యక్ష సహాయం

చైనా, అమెరికాలకు విజ్ఞప్తి

లాహోర్, డిశంబరు 15 : పాకిస్తాన్ తన మనుగడ కోసం పోరాటం జరుపుతోందని ఈ పోరాటంలో పాకిస్తాన్‌కు వెంటనే ప్రత్యక్ష సహాయాన్ని అందజేయాలని పాక్ ప్రధానిగా నియుక్తులయిన నూరుల్‌అమీన్ పార్టీకి చెందిన ఏడుగురు నాయకులు నిన్న చైనా, అమెరికాకు విజ్ఞప్తి చేశారు.

భారత ఈశాన్య ప్రాంత రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లు ఆమోదు

న్యూఢిల్లీ, డిశంబరు 15 : భారత ఈశాన్య ప్రాంతం పునర్విభజనకు ఉద్దేశించిన బిల్లును ఇవేళ లోక్‌సభ ఆమోదించింది. ఈ పునర్విభజన ఫలితముగా కొత్తగా ఏర్పాటయ్యే రాష్ట్రాలు ప్రజలకు సుఖంగా పరిపాలనలని పార్లమెంటు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ బిల్లువల్ల మణిపూర్, త్రిపురలకు పూర్తి రాష్ట్ర హోదా లభిస్తుంది. కొత్తగా మేఘాలయ ఏర్పాటుకు వీలుగా అస్సాం, రాష్ట్ర పునర్విభజన జరుగుతుంది, బంగారం, అరుణాచల్‌ప్రదేశ్ (ప్రస్తుత నీఫా ప్రాంతం) లు కేంద్రపాలిత ప్రాంతాలవుతాయి.

పునర్విభజన పర్యవసానంగా సరిహద్దులలో ఉన్న ఈ ప్రాంతాల ప్రజలు భారత్‌తో సమైక్యం కాగలరని, ఇది సంతోష సమయమని దేశీయాంగ శాఖ సహాయ మంత్రి సభ్యుల అభిప్రాయాలతో ఏకీభవిస్తూ అన్నారు.

అజ్ఞాత వాసంలో ఉన్న మిజోలు బయటకు వచ్చేట్లయితే వారికి క్షమా భిక్ష ఇవ్వబడుతుందని ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రి పునరుద్ఘాటించారు. ఇదివరకుతూర్పు బెంగాలును స్థావరంగా చేసుకుని వీరు తమ కార్యకలాపాలు సాగిస్తూండేవారని, ఇప్పుడు బంగ్లాదేశ్ యదార్థంగా ఏర్పడింది గనుక ఇకముందు కార్యకలాపాలు సాగే అవకాశం లేదని కూడా ఆయన హెచ్చరించారు.

-మీకు మైకోసేవ అవసరము ఇప్పుడు

పొగ సరిగా మండని ఇంధనము అత్యధికంగా డీసెల్ ఆయిల్ ఖర్చు అవుతూందని గుర్తు. అంటే మీ ఫ్యూయల్ ఇంజక్షన్ సరంజామాను వెంటనే గమనించాలి. ఓవర్‌హాలింగ్ కూడాను. దగ్గరి మైకో సర్వీసు కేంద్రంలో చేయించుకోండి. అతడు తన పనికి మైకో వారి శిక్షణను పొందినవాడు. ఎలిమెంటులు, నాజిల్‌లు, లెవెరీ వాల్వులు మరియు ఫిల్టర్ ఇన్‌సర్టులు మొదలైన అన్ని అవసరైన విడిభాగాలను అమ్ముతాడు.

మీ డీసెల్ ఇంజక్షన్ సరంజామా క్రమ సంరక్షణను అతడికి అప్పజెప్పండి, ఇంధనములో కావలసినంత పొదుపు పూర్తి శక్తివంతమైన పనితనము ఎప్పుడూ లభిస్తుంది.

మైకో ఉద్యోగితో మీకు భద్రత

మోటార్ ఇండస్ట్రీస్ కో. లిమిటెడ్ బెంగళూరు

MICO

LICENSED BOSCH

అంగీకరింపబడిన డీలర్లు:

యిండస్ట్రియల్ ఇంజినీర్స్ 1/155 మౌంట్ రోడ్ మద్రాస్ 2

నేషనల్ ఆటో & హార్డ్‌వేర్ స్టోర్సు కాళ్ళేశ్వరరావు రోడ్ విజయవాడ 2

పైనీర్ ఆటోమొబైల్స్ ట్రంకు రోడ్ గుంటూరు 1

శ్రీ అరుణా ఆటోమొబైల్స్ డాబా గార్డెన్స్ విశాఖపట్నం 4

శ్రీ అరుణా ఆటోమొబైల్స్ పోస్టు బాక్సు నెం. 12 కాకినాడ 1

శ్రీ అరుణా ఆటోమొబైల్స్ డిస్ట్రిబ్యూటర్సు ఫర్ మైకో & బాష్ ప్రొడక్ట్సు, పి.బి. నెం. 396 బందరు రోడ్ విజయవాడ 2

శ్రీ దుర్గా డీసెల్ హౌస్ గోపాలరెడ్డి రోడ్ విజయవాడ 2

అద్భుతమైన వైరింగు పనితనం

ఫినోలెక్స్ పి. వి. సి. కేబుల్స్ వాడినందుకు ధన్యవాదాలు



ఖాతాదార్ల సంతృప్తిని సాధించండి. ప్రతి వైరింగునకి ఫినోలెక్స్ పి వి సి కేబుల్స్‌నే వాడండి.

చిరకాలం మన్నిక వుండగల యీ ఫినోలెక్స్ పి.వి.సి కేబుల్ బహు వక్కగా ప్రత్యేకంగా తయారైన ఫినోలెక్స్ పి.వి.సి. కాంపౌండ్ ఇన్‌సులేట్ చేయబడినవి. ఫినోలెక్స్ అడిగి పుచ్చుకోండి. ఇది ఒక్కటే నమ్మకమైన వైర్. ఇది స్పెషల్‌గా తయారుచేయబడినది.

FinOlex for finest driving

Manufactured by INDIAN CABLE INDUSTRIES BOMBAY-POONA ROAD, PIMPRI, POONA-18. PHONE: 8743/4/5

Sole Selling Agents FINOLEX SALES CORPORATION, BOMBAY-4 PHONE: 356795

ఎంటర్‌ప్రైజ్ సహా సప్తమ నౌకాదళం బంగాళాఖాతం ప్రవేశం

సింగపూర్, డిసెంబర్ 15: అణుచోదిత విమానవాహక నౌక 'ఎంటర్ ప్రైజెస్'తోబాటు మరో ఏడు అమెరికా నౌకలు యిప్పుడు బంగాళాఖాతంలో వున్నట్లు దౌత్యవర్గాల ద్వారా తెలుస్తున్నది.

వియత్నాం తీరం, దక్షిణ చైనాలోని ఇతర ప్రాంతాలలోను తమ మామూలు కార్యనిర్వాహక ప్రాంతాన్ని వదిలి అమెరికా సప్తమ నౌకా దళం సోమ, మంగళవారాలలో రహస్యంగా సింగపూరు పక్కగుండా ప్రయాణం చేసినట్లు ఈ వర్గాలవారు చెప్పారు.

అమెరికా నౌకాదళంలోని ఈ ఎనిమిది నౌకలు ఇప్పుడు బంగాళాఖాతంలో ఉన్నవి అని వారు పేర్కొన్నారు.

ఎంటర్ ప్రైజెస్‌తో బాటు మరో ఏడు నౌకలు సంచలనం గురించి ప్రతులు వేటు నౌకల వర్గాలవారు కూడా ధృవీకరించారు.

ఎంటర్‌ప్రైజెస్‌లోబాటు ఉన్న నౌకలలో ట్రిపాలి అనే యుద్ధ నౌక కూడా ఉన్నది. ఈ యుద్ధ నౌక హెలికాప్టర్ వాహక నౌక. దీనిపై 23 హెలికాప్టర్లు ఉన్నాయి. మిగిలిన నౌకలలో డిస్ట్రయర్లు, డిస్ట్రియర్ escorts లు విమాన వాహక నౌకలు ఉన్నట్లు ఈ వర్గాల వారు తెలుస్తున్నది.

'బంగాళాఖాతంలో ఎంటర్ ప్రెయిజ్'

సమితి లాబీ వర్గాలలో తీవ్ర ఆందోళన

సమితి(న్యూయార్క్), డిశంబరు 15: అమెరికన్ "సప్తమ ఎం" యుద్ధ నౌక ఎంటర్ ప్రెయిజను బంగాళాఖాతానికి అమెరికా పంపుతున్న విషయంపై మిన్న సమితి లాబీవర్గాలు అత్యంత తీవ్రంగా చర్చించుకున్నాయి.

ఈ విధంగా అమెరికా నౌకాబలాన్ని తరలించటంలో గల అంతర్మర్మంపై సమితిలాబీ వర్గాలలో ఆసక్తికరమైన తర్జనభర్జనలు జరి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226

ప్రసిద్ధ గాయనీ గాయకుల
కచేరీలకు సూత్రధారులు
డా॥ రాయ్
(Govt. Regd.)
ఎక్స్ ప్రెస్ ఇవెంట్స్
(గుర్తింపు పొందిన టికెట్ అమ్మకపు సంస్థ)
దీనిమ వేళలు: ఉ.8-1, సా.4-9.30
రాయ్ మెడికల్ హాల్
అలంకార్ థియేటర్ ఎదురు, విజయవాడ-3

N. B. C. TAPER ROLLER BEARINGS

లారీల దేశములో ప్రథమముగా అమెరికావారి పర్యవేక్షణలో తయారు అవుతున్న ప్రిస్టిజ్ బేరింగులు.

Distributors
ESWAR AGENCIES
Stockists
THE ESWAR TRADING Co
Convent Street, Vijayawada-1

టాంజ్ రంగంలో కూల్చివేయబడిన పాకిస్తాని సాబర్‌జెట్ విమానంతాలూకు పెట్రోల్ టాంక్‌ను మనవాళ్ళు, ఆసక్తితోచూస్తున్న దృశ్యం

మంత్రి శ్రీ ఇబ్రహీంఅలీఅన్సారీ

హైదరాబాద్, డిసెంబరు 15: ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీంఅలీఅన్సారీ డిసెంబరు 16 వ తేదీ ఉదయం 9.30 గంటలకు బయిరలాబాద్‌లోని ఇంజనీరు ఆడిటోరియం ఇన్‌స్టిట్యూట్‌లో మేనేజర్లకు పారిశ్రామిక భద్రత కోర్సుకు ప్రారంభోత్సవం చేస్తారు.

షాహకార్‌ఘర్ ప్రాంతంలో జెర్రాన్ గ్రామంవద్ద మన సైన్యాలకు చిక్కబడిన పాకిస్తానీ షెర్మన్‌టాంక్. ఇది ఏమాత్రం దెబ్బతినకుండా మనకు చిక్కింది. దీనిపై కూర్చున్నవారంతా మన జవాన్లు.

వధువు కావలెను

కమ్మవారి అబ్బాయి, అమెరికాలో ఇంజినీరుగా ఉద్యోగం చేస్తున్నాడు. మంచి కుటుంబంలో పుట్టినారు. కట్నం అక్కర లేదు. వివాహం కోసం ఈ అడ్రసుకు ఉత్తరం వ్రాయవలెను.

P. O. Box No 5055,
KENDALL PARK. N. J.
U. S. A. 08824

INVITATION CUP YEAR 1971-72
MADRAS RACE CLUB

మద్రాసు రేసులు 1971-72
శనివారం ... 18 డిసెంబరు 1971
ది సేపి కప్
ఆదివారం ... 19 డిసెంబరు 1971
ది సౌత్ ఇండియా 2000 గినీస్

మీ రేడియో లైసెన్సు
ఇప్పుడు రెన్యూ చేయించండి

ఇప్పటి లైసెన్సుకు ఆఖరు తేది 31-12-71. వాయిదాకు పైగా మీకు ఒక నెలరోజులు ఉన్నమాట నిజమే

అయితే మీరు ఎంత జాప్యం చేస్తే అంత ఎక్కువ క్యూలో నిలబడవలసి ఉంటుంది.

ప్రత్యేక సదుపాయం

3 సంవత్సరాలు అంతకు పైబడిన కాలానికి రేడియో లైసెన్సు రెన్యూ చేయించుకుని రాయితీ పొందండి ఇంట్లో వాడుకునే రేడియో సెట్టుకు 3 సంవత్సరాలకు 42 రూ.లు. 5 సంవత్సరాలకు 66 రూ.లు. లైసెన్సు రుసుం చెల్లించవలసి ఉంటుంది.

మీరు మరో వూరికి మారి ఉన్నట్టయితే, మీకు అతి దగ్గర లోని హెడ్ పోస్టాఫీసు లేదా సబ్ పోస్టాఫీసుకు మీ లైసెన్సును బదలాయించుకుని, రెన్యూ చేయించుకోండి.

భారత తంతి - తపాలా శాఖ

davp 71/423

భారతదేశములో నాణ్యత మరియు నట్లు (హార్స్) తయారు చేయువారికి గొప్ప వార్త!



ప్రపంచ ప్రఖ్యాతి* గాంచిన ఖచ్చితమైన ప్లెయిన్ మరియు కట్ అవే డిస్కులు మొదటి సారిగా ఇప్పుడు సునాయాసంగా లభిస్తున్నాయి.

* అసలైన పామ్‌గ్రివలె అంతర్జాతీయ వాడకము గలదు. భారతదేశములోని ఉపకరణముల ఉత్పాదనలచే ఎంచుకోబడినది. ఇప్పుడు భారతదేశములో దిగుమతి చేయబడిన హై కార్బన్ స్టీల్‌తో దబ్లు. ఎ. సైజాక్ & కంపెనీ లిమిటెడ్, షెఫీల్డ్, యు.కె. యొక్క సహకారముతో వీరిచే తయారుచేయబడుచున్నవి:

ఎగ్రికల్చరల్ డిస్కస్ (ఇండియా) లిమిటెడ్

ఏకైక అమ్మకపు ఏజెంట్లు: త్రిషి ఉద్యోగ్
యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, నం. 5, ఎం. రోడ్, బొంబాయి-1.
టెలిగ్రామ్‌లు: KRISHYOG ఫోన్: 251871

Sista's KU-144

భారత్ వాక్‌లను దుర్బలం చేయడానికి చైనా కుట్రలు

రష్యా ఆరోపణ: ఆసియా ఖండంలో ఏకఛత్రాధిపత్యానికి పెకింగ్ యత్నం

మాస్కో, డిసెంబరు 15: భారత ఉపఖండంలో ఉద్రిక్తతను తీవ్రతరం చేయడానికి అమెరికా చైనాలు జరుపుతున్న ప్రయత్నాలపై సోవియట్ యూనియన్ తన విమర్శను అధికం చేసింది. పాకిస్తాన్‌కు సహాయం పథేందుకు బహిరంగంగానే అమెరికా, చైనాలు మరోసారు చేసిన ప్రయత్నం విఫలమైన తరుణంలో రష్యా విమర్శలు వచ్చాయి.

ఆసియాలో ఎదురులేని పాలన జరుపడానికి వీలుగా భారత్, పాకిస్తాన్‌లను దుర్బలం కావించడం చైనా లక్ష్యమని, టాస్ వార్తా సంస్థ సోవియట్ సైన్యం పత్రిక క్రాస్నాయా జ్వెజ్డా, సోవెత్స్కాయా రోసియా పత్రిక ఆరోపించాయి.

భారత్—పాక్ పోరాటాన్ని అనువుగా తీసుకుని, అంతర్జాతీయ పరిస్థితిని విషమింపజేయడానికి, సోవియట్ వ్యతిరేక శక్తులను తీవ్రతరం చేయడానికి పెకింగ్ నాయకులు కావిస్తున్న ప్రయత్నాల వెనుక నెరవేరనటువంటి లక్ష్యం ఒకటుంది, కమ్యూనిస్టు చైనలో కొత్త రాజకీయ సంక్షోభం నుంచి తమ ప్రజల దృష్టిని మరల్చడమే చైనా నాయకుల లక్ష్యమని సోవియట్ పత్రికలూ రేడియో పత్రికలూ ఎం—పీరియాలోన్ వ్రాశారు.

కమ్యూనిస్టు చైనా బంగ్లాదేశ్ ప్రజలను దెబ్బతీయడం పాలుచున్నదని టాస్ వార్తా సంస్థ వ్యాఖ్యాత వాసిలీ ఖర్లోవ్ పేర్కొన్నారు. తూర్పు పాకిస్తాన్‌లోని ప్రజలు వ్రస్తుతం జరుపుతున్న పోరాటానికి, అణచివేతలు [illegible] ఇవే జాతీయ విమోచన [illegible] ప్రజాస్వామ్య పోరాటాన్ని, అణచివేయడానికి, ఆక్రమణకు పాల్పడుతున్నారు. ప్రజా ఉద్యమాన్ని ప్రజలపరం ఉద్యమాన్ని ఒక అంతర్యుద్ధంగా చైనా ప్రదర్శిస్తున్నదని ఆరోపించారు.

[illegible] ఎం. పిరియోవ్ క్రాస్నాయా యూనియన్‌లో ఒక వ్యాసం వ్రాస్తూ, తన మూలాలో అగ్రరాజ్యం స్థానాన్ని సంపాదించి రాజకీయమైన ఆధిపత్యాన్ని పొందడమే చైనా నాయకుల అసలైన సిద్ధాంతం లక్ష్యమని అన్నారు. పెకింగ్‌లో తన ఉద్యమాలను సమర్థించుకోడానికి పాకిస్తాన్‌ను ఒక పావుగా వినియోగించు కోవడం ద్వారా రాజకీయ మరియు వ్యవహారాలను చైనా పొందదలచుకుంటున్నదనిలక్ష్యపెట్టి విమర్శించారు.



గెస్ట్ స్టార్స్
రాజబాబు, బిక్షపతి

డిసెంబర్ 25 శుక్రవారం
ప్రముఖతారలు రాజేష్‌ఖన్నా, వినోద్‌ఖన్నా, అమితాబచ్చన్ నటించిన N.C. సిప్పీ చిత్రం
గుడ్డి
(అందాలబొమ్మ)
తొలి ముద్రణలో ఉచితంగా ఉచితం పబ్లిసిటీ కరపత్రం

బ్రతకనేర్చినమనిషిగానాకాభరణం!

అసలు ఈ పేర్లను నేషనలైజ్ చేయాలంటాను. చిన్నప్పుడు వొళ్లోపెట్టుకొని భయ్యంలో గీకేస్తారు. 'నీపేరు ధర్మారావు' అంటారు. వాడు పెరిగి పెద్దయాకా పెద్ద జేబుదొంగ! నీ పేరు హరిశ్చంద్రరావు అంటారు! వాడు అబద్ధాలరావు అవుతాడు! నన్నడిగితే ఈ నామకరణం అన్నది పెరిగి పెద్దయాకా, కాండక్ట్ సర్టిఫికేట్ చూసి మన ప్రభుత్వమే నిర్ణయించాలి! ఏమంటారు?

అమృతాఫిలిమ్స్
బెల్లంకొండపురం చిత్రంలో
ఇటువంటిసలహాలెన్నోయిస్తాడు!
శ్రీఫిలిమ్స్

భారత-సోవియట్ సంపూర్ణ అవగాహన

కొసిగిన్—ధార్ సమాలోచనలలో వెల్లడి: సోవియట్ సహాయానికి భారత్ ప్రశంస

మాస్కో, డిసెంబరు 15: భారత విదేశీ వ్యవహారాలశాఖ విధాన నిర్ణయ సంఘం అధ్యక్షుడు శ్రీ డి. పి. ధార్ నిన్న క్రెమ్లిన్ భవనంలో సోవియట్ ప్రధాని శ్రీ ఎలెక్సీ కొసిగిన్‌ను కలుసుకుని భారత—పాకిస్తాన్ పోరాటాన్ని గూర్చి రెండున్నర గంటలపాటు చర్చలు జరిపారు.

భారత—సోవియట్ మైత్రి ఒప్పందం క్రింద ఉభయ దేశాల ప్రభుత్వాలు జరుపుతున్న సమాలోచనలలో ఈ సమావేశం నవీన స్థాయి వంటిది.

చర్చలు అత్యంత స్నేహపూరిత వాతావరణంలో జరిగాయని, ఉభయపక్షాల మధ్య సంపూర్ణమైన అవగాహన వ్యక్తమైందని అధికారులు తెలిపారు.

సంక్షోభానికు సంబంధించిన అన్ని అంశాలను గూర్చి, భారత ఉపఖండంలో శాంతి, భద్రతలను పటిష్టం చేసేందుకు అత్యంత సమన్వితమైన కృషి కొనసాగించవలసిన ఆవశ్యకత గూర్చి చర్చలు జరిగినట్లు తెలిసింది.

శ్రీ ధార్ వెంట క్రెమ్లిన్ భవనానికి వెళ్లిన వారిలో భారత రాయబారి డాక్టర్ కె. ఎస్. షల్వంకర్, భారత విదేశీ వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. పి. వెంకటేశ్వరన్, భారత రాయబార కార్యాలయంలో మంత్రి హోదాగల శ్రీ ఎ. కె. దామోదరన్ ఉన్నారు.

అంతకుముందు శ్రీ ధార్ గౌరవార్థం సోవియట్ విదేశాంగ శాఖ ఇచ్చిన విందులో "భారతదేశానికి సోవియట్ మద్దతు పునరుద్ఘాటించబడింది". "మిత్రులారా! ఈ క్లిష్ట సమయములో సోవియట్ యూనియన్ ఎప్పటిమాదిరే మీకు నిజమైన మిత్ర దేశంగా ఉంటుంది" అని సోవియట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ నికొలాయ్ ఫిర్యూబిన్ పోస్టు ప్రతిపాదిస్తూ ప్రకటించారు.

శ్రీ ధార్ నాయకత్వములో భారతీయ బృందం శ్రీ ఫిర్యూబిన్‌తో మొదట ప్రారంభించిన చర్చలను నిన్న ఉదయం కూడా సుమారు మూడు గంటలపాటు కొనసాగించింది.

"సోవియట్—భారత సంబంధాలను గూర్చి హిందూస్తాన్ ద్వీపకల్పంలో పరిస్థితిని గూర్చి, ఉభయ దేశాలకు ఆసక్తిదాయకమైన ఇతర సమస్యలను గూర్చి అత్యంత స్నేహపూరిత వాతావరణంలో చర్చలు జరిగినవని" టాస్ శ్రీ కొసిగిన్‌తో భారతీయ బృందం జరిపిన చర్చలను గూర్చి వ్యాఖ్యానిస్తూ పేర్కొన్నది.

సోవియట్ అవగాహనకు శ్రీ ధార్ ప్రశంస

భారతదేశం ఈనాడు ఎదుర్కొంటున్న కీష్ట పరిస్థితులలో సోవియట్ యూనియన్ మరే మిత్రదేశం చూపలేనంత అవగాహన, అవధాన్యం ప్రదర్శించిందని శ్రీ ధార్ ఈ విందు సందర్భంగా వినంగిస్తూ ప్రశంసించారు.

సోవియట్ యూనియన్ తన నియమబద్ధమైన విధానం ద్వారా ఒక గొప్ప దేశం—బంగ్లాదేశ్— కృతజ్ఞతా భావాన్ని చూరగొన్నదనీ, ఆ దేశంలోని వేలున్నర కోట్ల ప్రజలు సోవియట్ సహాయాన్ని విస్మరించజాలరని శ్రీ ధార్ అన్నారు.

భారత—పాక్ పోరాటంలో జోక్యం చేసుకుంటామని ఇతర దేశాలు కొన్ని చేస్తున్న బెదరింపులను దృష్టిలో ఉంచుకొని మాట్లాడుతూ, "అలాంటి బెదరింపులకు మేము లొంగిపోయేది లేదు"ని శ్రీ ధార్ ప్రకటించారు.

—:o:—

పరమానందయ్య కథ గుర్తు తెచ్చే అమెరికా చర్య

ముఖ్యమంత్రి వ్యాఖ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 15: దాదాపు కొద్దిమంది అమెరికన్ పౌరుల తరలింపుకోసం అమెరికా విమాన వాహక నౌకను, డిస్ట్రాయర్ యుద్ధ నౌకలను కదిలించిందనే వార్త పరమానందయ్య శిష్యులు నూదివి తెమ్మంటే దూలానికి గుచ్చి వెనుకకు వచ్చిన కథను గుర్తు తెస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడిక్కడ పేర్కొన్నారు.

నరిపిట్టల్లోని సంక్రాంతి రంగాల్లో భారత వీరులు ప్రదర్శిస్తున్న శౌర్యపరాక్రమాలను ప్రశంసిస్తూ, గ్రామీణులు కూడా ప్రదర్శిస్తున్న అపూర్వ ఉత్సాహ, త్యాగదీక్షలను చూసి రాజధాని నగర పౌరులు జాగృతి పొందాలని, యుద్ధ కృషి విషయంలో రాజధాని నగర వాసులు తమ కర్తవ్యాన్ని బాధ్యతగా నెరవేర్చాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

—:o:—

రాష్ట్ర సచివాలయ అధికారుల వితరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 15: ఆంధ్రప్రదేశ్ సచివాలయ అధికారుల సంఘం కార్యనిర్వాహక వర్గం గురువారం నాడు యిక్కడ సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వీరస్వామి అధ్యక్షతన యిక్కడ సమావేశమై సంఘం సభ్యులందరూ ఒక రోజు వేతనం జాతీయ రక్షణ నిధికి విరాళంగా యివ్వాలని తీర్మానించింది.



టివియస్ రిక్షాలు బాగా ఆదరణగా వుంటాయి—కాని రిక్షాడింగులో మేము తీసుకొనే శ్రద్ధ జాగ్రత్త జాగ్రత్తలు అందగింపజేయటానికే కాదు, విశిష్టతమైన పనితనముతో అదనపు మైలేజీనిచ్చి లాభదాయకంగా వుంటుంది.

మీరు మాకు ఇచ్చే ప్రతి పైసాకూడా బ్రేక్‌ను పటిష్టపరిచే ఇనుక రేణువులు, ఇతర బాహ్య పదార్థాలు లేకుండా జాగ్రత్తగా రెండుసార్లు పరీక్ష చేయబడుతుంది. టివియస్ పరిధిలో మంచి అర్హతలను పొందిన సాంకేతిక నైపుణ్యాలు అత్యాధునికమైన మెషీనులమీద పనిచేస్తారు. అది మీకు తెలుసా? బాగా మన్నటానికి టివియస్ స్పాకెట్ బ్యాక్‌ను తయారుచేసుకుంటారు. స్వంతంగా తయారుచేసుకుంటారు.

టివియస్ రిక్షాడ్డులు ఇతరవాటికంటే మీరు చెల్లించే ప్రతి ఒక్క రూపాయికి అధికంగా మైలేజీనిస్తాయి.

భారతదేశంలో పెద్ద రిక్షాల స్పాకెట్ స్పాకెట్లు.

సుందరమ్ క్లేటన్ ప్రైవేట్ లిమిటెడ్
బెంగళూరు-గోయంబత్తూరు-కలకత్తా-న్యూఢిల్లీ
మదురాయ్-పిడుగ్కోట్టై-పూణా
సికిందరాబాద్-తిరువనంతపురం-విజయవాడ

TVS